THE ANDHRA PATRIKA, MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, పోస్టేజి రూ॥-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
శ్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింప బడుచున్నది

Regd No M, 1118 సంపుటం 38 సంచిక 199 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 20-8-1951 వెల 1 అణా, హోల్ 0-1-2

తూర్పు బెంగాల్ ప్రభుత్వచర్యలవల్ల తరిగి హిందువుల వలస

స్టోక్స్ ప్రతిపాదనలకు పర్షియా నిరాకరణ

తమ ఎదురు ప్రతిపాదనలపై సంభాషణలు జరపడానికి టెహరాన్ ప్రభుత్వ సమ్మతి

టెహరాన్, ఆగస్టు 18: మూడు రోజులుగా పరిష్కార ప్రయత్నాలలో నిమగ్నమై చేసిన ప్రతిపాదనకు ప్రధానంగా పర్షియాకున్ని ప్రతిపాదనలలో చేసినది పర్షియా సమాధానాన్ని నేటిరాత్రి బ్రిటిష్ మంత్రి రిచర్డ్ స్టోక్సుకు అందచేయబడుతుందని ఈ సమాధానంతర్వాత్రి బ్రిటిష్ ప్రతిపాదనలను పర్షియా నిరాకరించినట్లేనని ఇక్కడి పర్షియన్ వర్గాలవారు చెబుతున్నారు.

అయితే తమ ప్రతిపాదనలు ప్రాతిపదికగా సంభాషణలు కొనసాగించడానికి సంసిద్ధంగా ఉన్నట్లు పర్షియా ప్రతినిధులు తెలియ పరిచారట.

రెండు వారాలుగా టెహరాన్‌లో జరుగుతున్న రాయబారాలు భగ్నం కాకుండా చేసే ప్రయత్నంలో అమెరికా అధ్యక్షుని ప్రతినిధి ఎవరల్ హారిమన్ ఉభయ ప్రతినిధివర్గాలు ఈ రోజున జరిపిన సమావేశంలో పాల్గొన్నారు అదే సమావేశంలో పర్షియా సమాధానాన్ని స్టోక్సుకు అందచేయడం జరిగినది

బ్రిటిష్ విమాన సర్వీసులు

లండన్, ఆగస్టు 18 పర్షియాతో ఏర్పడిన మూడెకేగాదా విషమించి పట్టలుతే, దూర ప్రాచ్యానికి, ఆస్ట్రేలియాకు పడుపుతున్న విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేయ వలసి వస్తుందని డి డి ఎ సి అధిపతి షర్ మైల్స్ వాల్టర్ ఈ రోజున పార్లమెంటులో ప్రకటించారు అబాడాన్ రిఫైనరీ నిలచిపోయిన కారణంగా ఇదివరకే కొన్ని సర్వీసులు తగ్గించవలసి జరిగినది ఇండియా, పాకిస్థాన్‌లలో ఈ సంస్థ విమానాలు తమ పెట్రోలు వాడకాన్ని నూటికి 80 వంతులవరకు తగ్గించుకొన వలసి వచ్చినది

"ప్రస్తుత పరిస్థితి చాల తీవ్రంగా ఉన్నది ఇండియా, పాకిస్థాన్‌లకు అమెరికా, సుమత్రాలనుండి నూనె సరఫరా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి యిక న్యూజీలాండు, జపాన్, కొరియా, ఆస్ట్రేలియాలకు పడుపుతున్న సర్వీసులుకూడా నిలిపి వేయవలసిన పరిస్థితి ఏర్పడినది" అని కూడా సర్ మైల్స్ ప్రకటించారు

ఈ లోగా బ్రిటిష్ పైలెటులను, వారి కుటుంబాలను మధ్యధరా ప్రాంతం, బ్రిటిష్‌ల మధ్య విమానాలలో రవాణా చేయడానికి పెద్ద కంట్రాక్టు లభించినట్లు ఒక బ్రిటిష్ ఎయిర్ ఛార్టర్ సంస్థ ప్రకటించినది కంట్రాక్టు కాలపరిమితి రెండు సంవత్సరాలనీ, ఏడాదికి దాదాపు 80 వేల మంది ప్రయాణికులను రవాణా చేయ వలసివస్తుందనీ ఆప్రకటనలో ఉన్నది

స్టోక్సు ఆశాభావం

టెహరాన్, ఆగస్టు 19 బ్రిటిష్ తో సమాధాన పడాలనే పర్షియనుల కోరిక అని విశ్వసిస్తున్నట్లు బ్రిటిషు మంత్రి రిఛర్డ్ స్టోక్సు గతరాత్రి ప్రకటించారు ఉభయ పక్షాలవారికి సంతృప్తి కరమైన పరిష్కార మార్గం లభించగలదనే ఆశాభావం వెలిబుచ్చుతూ, రాయబారాలు మరొక వారం వరకు జరుగవచ్చునని ఆయన చెప్పారు అబాడాన్‌లోని బ్రిటిషు పనివారు తమ ప్రయత్నాలను సంపూర్ణంగా బలపరుస్తూ ఒకలేఖ పంపారని కూడా స్టోక్సు ప్రకటించారు

అవిరెల్ హారిమన్

టెహరాన్, ఆగస్టు 18 ట్రూమన్ ప్రతినిధి అవిరెల్ హారిమన్ పర్షియా రాజును నేడు కలుసుకొన్నాడు ఆతిర్వాతి మజ్లిస్ అధ్యక్షుణ్ణి కలుసుకొన్నాడు

మంత్రిత్వానికి రాజీనామా ఇవ్వలేదని దేశాయ్ ప్రకటన

పూనా, ఆగస్టు 18 కాంగ్రెస్‌లో విషమస్థితి యేర్పడడంవల్ల బొంబాయి హోంశాఖ మంత్రి మురార్జీ దేశాయి మంత్రిత్వానికి రాజీనామా యిస్తాడని వదంతులు వ్యాపించి వుండెను. ఈ వదంతులు కేవలం నిరాధారములని శ్రీ మురార్జీ దేశాయిగారే స్వయముగా నేడు చెప్పారు దేశాయిగారు కాంగ్రెస్ ఎన్నికల సంఘసభ్యుడు కూడాను కాంగ్రెసుకు సంభవించిన ఆపద తొలగి పోతుందనే విశ్వాసాన్ని దేశాయిగారు ప్రకటించారు

ఆక్టోబరు 25 న బ్రిటన్‌లో ఎన్నికలు?

కార్డిఫ్, ఆగస్టు 18: అక్టోబరు 25 వ తేదీన బ్రిటన్‌లో ఎన్నికలు జరుగవచ్చునని పార్లమెంటులో కార్మికపక్ష నాయకుడున్న, కార్మిక మంత్రి, పార్లమెంటరీ కార్యదర్శి యున్నూ అయిన జార్జ్ బాడ్ ఈనేళ యిక్కడ జోస్యం చెప్పాడు

ఇండియాలో కొత్త అమెరికన్ రాయబారి?

గ్రేడీ స్థానే వర్షియాకు హెండర్సన్ మార్పు

వాషింగ్టన్, ఆగస్టు 18: లాయ్ హెండర్సన్ స్థానంలో ఛార్టర్ కాల్సుకు ఇండియాలోని అమెరికన్ రాయబారిగా నియమించడానికి అధ్యక్షుడు ట్రూమన్ నిర్ణయించినట్లు నేడిక్కడ తెలుస్తున్నది ఛార్టర్ కాల్సు కనెక్టికట్ మాజీ గవర్నరు

లాయ్ హెండర్సన్ డాక్టర్ హెన్రీగ్రేడీ స్థానంలో వర్షియాలోని అమెరికన్ రాయబారిగా నియమింపబడతాడు డాక్టర్ గ్రేడీ వచ్చేనెల తన పదవి నుండి విరమించుకుంటున్నారు.

టర్కీలో భారత రాయబారి

న్యూఢిల్లీ, ఆగస్టు 18: ప్రస్తుతం అంకారాలో భారత రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీ సి ఎస్ ఝా టర్కీలో భారత రాయబారిగా నియమించినట్లు విదేశాంగశాఖ నేటిరాత్రి ప్రకటించినది

గఫర్ ఖాన్ ప్రసక్తి నెహ్రూ తెచ్చినందుకు పాకిస్థాన్ అధిక్షేపణ

ఆంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకోవడమేనని భారతప్రభుత్వానికి లేఖలు

కరాచీ, ఆగస్టు 18 ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్‌ను గూర్చి నెహ్రూ ప్రసంగించడం పాకిస్థాన్ ఆంతరంగిక విషయాలలో జోక్యం కలుగజేసుకోవడం క్రిందకే వస్తుందని పాకిస్థాన్ ఇండియాకు రెండు సార్లు అధిక్షేపణలను అందజేసింది

1951 జూలై 23 వ ఒక ఉత్తరమున్నూ, 28 వ తేదీనాడు మరో ఉత్తరమున్నూ ఇండియాలో వున్న పాకిస్థాన్ హైకమిషనర్ భారతి విదేశాంగశాఖవారికి అందజేశాడు ఈ ఉత్తరాలను పాకిస్థాన్ నేడు ప్రకటించింది

మొదటి ఉత్తరంలో పాకిస్థాన్ నెహ్రూ ఫరీదాబాద్ ఉపన్యాసంలో గఫర్ ఖాన్‌నుగూర్చి చేసిన ప్రసంగాన్ని ఉదహరించి, అట్లా మాట్లాడటం పాకిస్థాన్ ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోవడంతో సమానమేనని పాకిస్థాన్ అధిక్షేపించింది ఆ ఉపన్యాసంలో నెహ్రూ భారత స్వాతంత్ర్యం ఇంకా సమగ్రం కాలేదని, గఫార్ ఖాన్‌వంటివారు ఖైదుల్లో మగ్గుతూకూడా తమదేశానికి పేరుతెస్తున్నారని నెహ్రూ అన్నారు తమ దేశం అన్నమాటకు "పాకిస్థాన్" అని ఈ ఉత్తరంలో ఉదహరించబడి వుంది

రెండో ఉత్తరంలో నెహ్రూ పి ఎం సి కి సమర్పించిన నివేదికలో గఫార్ ఖాన్‌నుగూర్చి తెచ్చిన ప్రసక్తి పట్ల ఆక్షేపాన్ని పాకిస్థాన్ వెల్లడించింది అట్లామాట్లాడ్డం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధమని పాకిస్థాన్ వాదించింది

కయూమ్‌ఖాన్ ప్రసంగం

ఆకోరా ఖటక్‌లో ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ పాకిస్థాన్ పరిహద్దురాష్ట్రం ముఖ్యమంత్రి కయూమ్ ఖాన్ ఇండియా తన సైన్యాన్ని పాకిస్థాన్ పరిహద్దుల్లో విన్యసించడం, అఖండ భారతి స్థాపన నిమిత్తమేనని వాక్రుచ్చారు పాకిస్థాన్ అతి శాంతంగా వ్యవహారాలు తేల్చుకోవాలని చూస్తుంటే, ఇండియా పడనీయడంలేదనీ కాశ్మీర్‌ను ఎన్నడూ ఇండియా పరం కానీయమని తీర్మానం కొన్ని ప్రగల్భాలు పల్కాడు

నవాచ్ గుర్మాణీ ఉపన్యాసం

పాకిస్థాన్ కాశ్మీర్ వ్యవహారాల మంత్రి నవాచ్ గుర్మాణీ పాకిస్థాన్ రేడియోలో ఉపన్యసిస్తూ, కాశ్మీర్‌లో పోరాటం ఇండియాలో పూర్వం లీగు పాలించినపోరాటంయొక్క పరిణామమే నన్నాడు పాకిస్థాన్ అన్న మాటల్లోనే కాశ్మీర్ ఇమిడివుంది అని ఆ పేకపార్టు నేను చెప్పాను అందువల్లనే అచ్చట ఇప్పుడు పోరాటం సాగుతున్నది అని నవ్వాచ్ గురానీ అన్నాడు.

జర్మనీలో బ్రహ్మాండమైన సైనిక విన్యాసాలు

బాడ్ ఓల్డిసాలూస్, ఆగస్టు 18 బ్రిటిష్ పదాతి, విమాన బలాధికారుల పర్యవేక్షణక్రింద సెప్టెంబరు 14నుండి 28 వ తేదీవరకు ఉత్తర జర్మనీలో బ్రహ్మాండమైన సైనిక విన్యాసాలు జరుగనున్నవి యుద్ధానంతరం ఇంతటి పెద్ద ఎత్తున జర్మనీలో ఇదివరకెన్నడూ సైనిక విన్యాసాలు జరుగలేదు ఈ విన్యాసాలలో జర్మనీలోని మూడు బ్రిటిష్ డివిజన్లు అమెరికన్, ఫ్రెంచి, బెల్జియన్, డచ్చి, కెనెడా, నార్వేజియన్ సైన్యాలు పాల్గొనవున్నవి ఆయా దేశాల పదాతిబలాలు, బ్రిటిష్ విమానబలాల మధ్య సహకారం పెంపొందించడానికై ఈ సైనిక విన్యాసాలు ఏర్పాటు చేయబడ్డవైనవి

కరాచీకి ఢిల్లీ లేఖ

అల్పసంఖ్యాకుల భయాందోళన నివారణకు గట్టి ప్రయత్నం అవసరమనిపాకిస్థాన్‌కుసూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 18 "జూన్ 7 వ తేదీ ఆ ప్రాంతాల తూర్పుబెంగాలునుంచి పశ్చిమబెంగాలుకు హిందువులు మళ్లీ వలసరావడం ప్రారంభించారు, ఇందుకు తూర్పు బెంగాలు ప్రభుత్వం తీసుకున్న చర్యలే కారణం అనీ, తూర్పు బెంగాలులోని అల్పసంఖ్యాకవర్గాల భయాందోళనలను ఉపశమింపజేయడానికి, పాకిస్థాన్ ప్రభుత్వమూ, తూర్పు బెంగాలు ప్రభుత్వమూ సాధ్యమైనంతత్వరలో గట్టిప్రయత్నాలు జేయవలసివుంటుందనీ హెచ్చరిస్తూ, భారతప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి ఈమధ్య ఒక లేఖవంపింది," అని భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ఈవేళ వెల్లడించింది

"ఆ లేఖలోని జీవితాలకు సంబంధించిన ఇటువంటి ఈ విషయం వ్యవహారంలో పాకిస్థాన్ ప్రభుత్వం అనవసరమైన నివారణచర్యలు ప్రదర్శించడంకాకపోవడమే కాకుండా సమస్యా పరిష్కారానికి తూనుకోవాలని భారత ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది

ఇటీవల పశ్చిమ బెంగాలుకు హిందువుల వలస మళ్లీ ప్రారంభమైందనే విషయం నిర్వివాదం. భారత ప్రభుత్వ అల్పసంఖ్యాక వర్గాల మంత్రి పురుషోత్తమ రిణకాభామంత్రి ప్రత్యక్షంగా తూర్పు వచ్చి స్వయంగా భోగట్టాచేసి యీ వార్తలన్నీ నిజమే అని ధ్రువపరచారు.

దేవదాయాల నిర్వహణ పాకిస్థాన్‌కు భారతప్రభుత్వంలేఖ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 18: ఉభయ దేశాలలోని దేవాలయాలయొక్క, పుణ్యక్షేత్రాలయొక్క సంరక్షణ గురించిన్నీ, వాటికి సంబంధించిన ఆస్తుల నిర్వహణ గురించిన్నీ చర్చించేందుకు ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధులు సమావేశం కావాలని ఇంతకుపూర్వం నిర్ణయించబడింది ఈ సమావేశానికి సాధ్యమైనంత త్వరలో తేదీ నిర్ణయించవలసిందని కోరుతూ, భారతప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి తంతి పంపింది కరాచీలోని భారతీయ హైకమిషనరూ ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనరూ కూడా శ్రద్ధవహించి ఈ పని త్వరగా జరిగేటట్టు మాడాలని భారత ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది

(2-వ పేజీ చూడుడు)

భారత ముస్లింల స్థితిపై జవ్వల్లా ఊహాచాతుర్యం

గ్రాహంకు, వారు చేసుకున్న విజ్ఞప్తే వారి 'దుస్థితి'ని సూచిస్తున్నదని ప్రకటన

కరాచీ, ఆగస్టు 18 నిన్నటి రోజున కాశ్మీర్ ముఖ్యమంత్రి డా॥ గ్రహాంకు భారతీయ ముస్లింలు సమర్పించిన నివేదిక గురించి వ్యాఖ్యానిస్తూ, పాకిస్థాన్ విదేశాంగ మంత్రి జఫ్రుల్లాఖాన్ "ఈ నివేదికమీద సంతకంచేసిన 14 గురు ముస్లింలూ భారత దేశంలో ఎట్టి దురవస్థలకూ, నిర్బంధానికీ గురి అవుతున్నదీ ఈ నివేదిక చెప్పక చెబుతున్నదనీ, విధిలేక ఈ కార్యకరణం చేసినందుకు వారు మనస్సులో ఎంత తపన పడిపోతున్నారో తాను ఊహించుకోగలననీ, ఈ సంకటావస్థలో వారికి హృదయపూర్వకంగా సానుభూతి నివేదించుకోగలుగుతున్నాననీ" అన్నాడు

"పాకిస్థాన్ అంటూ ఏర్పడివుండకపోతే ఈవాడు 10 కోట్లమంది ముస్లింలు పిరికిపందలుగానే ప్రాణభీతితో భారతదేశంలో తృణమాత్రం యుగంగా గడుపుతూ ఉండవలసి వచ్చేది ఒక వేళ మీరు నేను ఇండియాలోనే వుండివుంటే ఇదే ముక్కలు మనచేత కూడా పలికించి వుండేవారు పాకిస్థాన్‌ను ఏర్పరచటం మంచిదే అయిందని నిరూపించడానికి వేరే తార్కాణం యింకా యేంకావాలి? ఈ నివేదిక సమర్పించడం అన్న తంతు భారత ప్రభుత్వం ఇటీవల చేస్తున్న ఇతర చర్యలకు అనుగుణంగానే వుంది జీవితంలో ఎన్ని సుఖాలకాల్యాలో పాధించి, ఎంతో ఔన్నత్యం గడించిన కవి సుహృదులకు చివరికి ఇట్టి నివేదికమీద నిర్బంధవిధిగా సంతకం చేయవలసినటువంటి దుస్థితి పట్టినందుకు వారి హృదయం అవిసిపోతున్నది ధరించరానటువంటి విపరీతమైన ఒత్తిడి ఎదో వొత్తిమీదికివచ్చి యిక వేరే మార్గాంతరం లేదన్న స్థితిలో తప్పఇలాంటి నివేదికమీద వీరు సంతకం చేయజాలరని నేను ఎరుగుదును అందుచేత వారికి మనం హృదయపూర్వకంగా సానుభూతి చూపవలసిన అవసరం వుంది వారిమీద నాకున్న ఆదరగౌరవాలేమీ ఉండనే వున్నాయి, అవి దీని వల్ల అణుమాత్రమూ తగ్గలేదు ఇట్టి సంకటావస్థలో చిక్కుకున్నప్పుడు ముఖ్యంగా ఇలాంటివారు లోలోపల ఎట్టి అంతర్వేదనకు, పశ్చాత్తాపానికి గురికాగలరో నేను ఎరుగజాలని విషయంకాదు దుఃఖమయమైన వారి జీవితాలకు ఈ నివేదిక నిదర్శనం"

పారిస్‌లో సమితి సమావేశానికి ఏర్పాట్లు

ఫ్రెంచి ప్రభుత్వంతో ట్రిగ్వీలీ ఒప్పందం

పారిస్, ఆగస్టు 18 సమితి సర్వసభ్య సమావేశం జరిగే అంతర్జాలమూ పైలాట్ భవనాన్ని సమితి అధీనంలో వుంచే నిమిత్తంగా ఫ్రెంచి ప్రభుత్వం నేడు సమితితో ఒక ఒప్పందం చేసుకుంది ఈ ఒప్పందంమీద సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ, ఫ్రెంచి విదేశాంగ మంత్రి రాబర్టు షూమన్ సంతకాలు చేశారు

ఈ భవనం తాళం చేతులను అక్టోబరు 24 వ తేదీనాడు ఫ్రెంచి ప్రభుత్వం సమితి కార్యదర్శి వశంచేస్తుంది అరోజు సమితి పుట్టినరోజు

వసంబరు 1 నుంచి ఈ ప్రాసాదం సమితి ఆస్థి క్రింద జమఅవుతుంది వసంబరు అన సమితి సమావేశం ప్రారంభం అవుతుంది

సమితి కార్యదర్శి షూమన్‌తో పాటు ఫ్రెంచి ప్రధానిని గూడా చూచారు

'ఎన్నికలకు ముందే సరిహద్దు నిర్ణయ సంఘం ఏర్పాటు'

భాషారాష్ట్రాని నిర్మాణ సమస్యపై కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శుల ప్రకటన

(స్వకీయ విలేఖరి)

బళ్లారి, ఆగస్టు 18 దక్షిణాదిన భాషారాష్ట్రాల నిర్మాణం సుగమం చేస్తూ త్వరలో - ఎన్నికలకు ముందుగాని లేక తరువాతగాని - కేంద్ర ప్రభుత్వం సరిహద్దు నిర్ణయసంఘాన్ని యేర్పాటు చేస్తుందని, కాంగ్రెసు అధ్యక్షుడు కాబు పురుషోత్తమదాసు టాండన్ గారు, యీ వేళ హోస్పేట బహిరంగసభలో ఉపన్యసిస్తు వెల్లడించారు

"కాంగ్రెసు భాషారాష్ట్రాల నిర్మాణానికి కట్టుబడి ఉంది ఇటీవల ఢిల్లీలో కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించిన తీర్మానం, వెంగళరావు ఎ ఐ సి సి నిర్ణయానికంటె చాలా మెరుగున ఉన్నది కర్ణాటక రాష్ట్రం కోసం కర్ణాటక ప్రజలు నిరంతర ఆందోళన చేస్తున్నారు కాని యీ విషయమై భారతప్రభుత్వం సాకల్యంగా విచారించి తగు యేర్పాట్లు చేసేందుకు తగిన వ్యవధి యిస్తూ, కర్ణాటకులు కొందరు ఓర్మిలేకపోతే, కర్ణాటక రాష్ట్రావతరణ నిస్పందేహం" అని టాండన్‌గారన్నారు

ఎన్నికలవిషయం ప్రస్తావిస్తూ ప్రజలందరూ, కాంగ్రెసుకే ఓటు చేయాలన్నారు

కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్ గారు, ప్రధాన కార్యదర్శి కళా వెంకట్రావు కర్ణాటక కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప గారలతో కలసి, యీ మధ్యాహ్నం హోస్పేట వచ్చారు తుంగభద్రా ప్రాజెక్టుకూడా చూచి వచ్చారు

కళా వెంకట్రావుగారి ప్రకటన

కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు, మూడ్ పేడియంలో యీ రాత్రి జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ భాషారాష్ట్ర నిర్మాణానికిగాను త్వరలో నే - ఎన్నికలకు ముందే - సరిహద్దు నిర్ణయ సంఘం యేర్పాటుచేయబడవచ్చునని చెప్పారు

భాషారాష్ట్రాల నిర్మాణం విషయంలో నూటికి నూరుపాళ్లు అంగీకారం కుదురటం అసంభవమని, స్వల్ప ప్రాతికూల్యం పొడసూపినా దానిని ఎదుర్కొనవాలని, తాము, నిజలింగప్ప తదితరులు సరిహద్దు నిర్ణయ సంఘాలు త్వరలో యేర్పాటయ్యేందుకు ప్రయత్నిస్తున్నామని వెంకట్రావు గారు అన్నారు

కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్ గారు కళా వెంకట్రావు, నిజలింగప్ప గారలతో కలసి, హోస్పేటనుంచి కారులో యిటికి వచ్చారు

బళ్లారి పురపాలక సంఘంవారు, జిల్లా బోర్డువారు కాంగ్రెసు అధ్యక్షునికి ప్రాన్నత పత్రం సమర్పించారు

జిల్లాబోర్డు అధ్యక్షుడు మహాబలేశ్వరప్పగారు, స్వాగత పత్రాన్ని రజతపేటికలో పెట్టి యిచ్చారు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంగారు 2100/-ల పర్సును సమర్పించారు ఈ స్వాగత పత్రాలకు టాండన్ గారు

[ఆంధ్రరాష్ట్ర సాధన ప్రయత్నాల గురించి 8 వ పేజీలో మరికొన్ని వార్తలు]

ఆపార్థంచేసుకొని, భారతదేశంపై యుద్ధ ప్రచారాన్ని సాగిస్తున్నారు

తరువాత కాంగ్రెసు అధ్యక్షుడు స్వదేశీ ఉద్యమ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ఈ దేశంలో, పరిశ్రమలు, జాతీయ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన పునాదులపై నిర్మింపబడాలంటే, స్వదేశీ ఉద్యమం, నిర్మాణ కార్యక్రమం వంటి ప్రాముఖ్యాన్ని అల్పమాత్రంగా పరిగణించకూడదని హెచ్చరించారు

కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్, వారి పరివారము, ఈ రాత్రి హుబ్లీకి బయలుదేరి వెళ్లారు (స్వ వి)

భారత ప్రధానికి ఆంధ్ర ప్రజాపార్టీ విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 18: ఆంధ్రరాష్ట్ర సాధన సత్రమాందోళన పద్ధతులు నిరుపయోగమైన కారణంగా స్వామి సీతారామగారు తిరుపతిలో ప్రాయోపవేశ దీక్షపూని వున్నందున ఇప్పటికైనా ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు సత్వర చర్య గైకొనవలసిందని భారతి ప్రధానిని కోరుతూ ఇక్కడ సమావేశమైన ఆంధ్రప్రజాపార్టీ తీర్మానించింది

తీర్మానాలపై రంగాగారి వివరణము

ఆంధ్ర ప్రజాపార్టీ సభకు హాజరైన శ్రీయన్ జి రంగాగారు సభ వారు గావించిన తీర్మానాలను

(2-వ పేజీ చూడుడు)

వచ్చే నెల 3 లోపుగా జిల్లా కాంగ్రెస్ కార్యవర్గాల ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయ ఆదేశం

విజయవాడ, ఆగస్టు 19 వివిధజిల్లా కాంగ్రెసు సంఘాల కార్యవర్గముల ఎన్నికలు సెప్టెంబరు 3 వ తేదీలో పూర్తికావాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం వారు ఉత్తర్వు చేశారు

మద్రాసులో ఆంధ్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ

విజయవాడ, ఆగస్టు 19: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసు కార్యక్రమాన్ని చర్చించేందుకుగాను, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం, యీ 25 వ మద్రాసులో కాపవసభ కాంగ్రెసుపార్టీ కార్యాలయంలో జరుగుతుందని, అధ్యక్షులు నీలం సంజీవ రెడ్డిగారు తెలుపుతున్నారు ఈ సమావేశంలో చర్చకు వచ్చే ముఖ్య అంశాలు: ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం యేర్పాటు; విజయవాడ రాజమండ్రి పురపాలక సంఘ వ్యవహారాలు, ఇదివరలో కాంగ్రెసువాదులు కొందరిపై తీసుకొన్న క్రమశిక్షణ చర్యల పరిశీలన, జూలై 31 తరువాత కాంగ్రెసులో తిరిగి ప్రవేశించినవారి విషయం, కాంగ్రెసువారమని చెప్పుకొంటూ, ప్రజాపార్టీకి అనుకూలంగా పనిచేసే వారి విషయం; యీ మొదలగు వాటన్నింటిని కార్యవర్గం చర్చిస్తుంది ఆరోజు ఉదయం 9 గంటలకు ఎన్నికల ఉపసంఘ సమావేశంగూడా జరుగుతుంది ఎన్నికలకు అభ్యర్థులను ఎంచే విషయంలోనూ, ఎన్నికల నిమిత్తం కాంగ్రెసుకు నిధిని సమకూర్చే విషయంలోనూ అనుసరించాల్సిన విధానము సమావేశంలో చర్చకు వస్తాయి ఎన్నికల విషయంలో ఏదో ఒకవిధంగా సమష్టిగా నిర్ణయాలను చేసుకొనుటకు యిటీవల మద్రాసు రాష్ట్రంలోని జిల్లా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు సమావేశమై ఆమోదించిన తీర్మానాల విషయం గూడా చర్చింపబడుతుంది. స్వ వి

పంచవర్ష ప్రణాళిక భూసంస్కరణలు

కాంగ్రెసుపత్రిక తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 18 ప్రభుత్వమువారి పంచవర్ష ప్రణాళికలో వివరించబడిన భూసంస్కరణల విధానాన్ని ఏ ఐ సి సి అధికార పత్రిక 'నేషనల్ రివ్యూ' తీవ్రంగా విమర్శిస్తూ మధ్యయుగములనాటి భూస్వామ్య సంప్రదాయాలను అది అనుసరిస్తున్నదని చెప్పుతున్నది

వ్యవసాయ వ్యవస్థలో పరస్పరము సంఘర్షిస్తున్న వివిధవర్గాల హక్కులను సమన్వయం చేయాలని ప్రధాన సిద్ధాంతాన్ని గూర్చి పత్రిక సంపాదకీయంలో పేర్కొన్నారు ఈ సిద్ధాంతము ప్లానింగ్ కమిషనువారికి అయోమయావస్థ కలిగించిందని, కాంగ్రెసువారి వ్యవసాయ సిద్ధాంతాలకిది విరుద్ధమని చెప్పుతున్నది దూరాన పట్టణాల్లో వుండే భూస్వాములకు ఈ పథకం ద్వారా లాభాలు చేకూరుతుందని పత్రిక చెప్పతూ దీనికి 'పెట్టుబడిదారీ విధానానికి యేమి భేదము?' అని అడుగుతున్నది.

ఒక రయితు తన క్రింద ఉంచుకొన దగిన భూమి గరిష్ఠ ప్రమాణమును కమిషనువారు నిర్ణయించ నిరాకరించుటకు కాంగ్రెసు ప్రకటనలను, కాంగ్రెసు ఆర్థిక కమిటీ నివేదికను, తమరప్పు వ్యవసాయ సంస్కరణపంథు నివేదికను విరుద్ధం మాత్రమేగాక కొన్ని రాష్ట్రీయ ప్రభుత్వాలు ఇటీవల చేసిన శాసనాలకుగూడ విరుద్ధమని పత్రిక చెప్పుతున్నది రిజిస్టరు పొలములపద్ధతి పెట్టుబడిదారీ పద్ధతిలో వ్యవసాయం చేయడానికి బీజప్రాయ మనుచున్నది

ఈ పద్ధతిని ప్రధాని నెహ్రూగారు పరిశీలించి ముఖ్య మార్పులు చేస్తారనే విశ్వాసాన్ని పత్రిక వెలిబుచ్చుతున్నది

వీరేశగ్రంథముల పునర్ముద్రణము

12 సంపుటములు పునర్ముద్రణ పూర్తి అయి అమ్మకమునకు సిద్ధముగా నున్నవి వాటితో బాటు విడి పుస్తకములు కూడ త్రోత్తగా అచ్చు చేయబడి యున్నవి కేటలాగు ఉచితము

కలయవారు క్రింది అడ్రెసుకు వ్రాయండు:

రాజమండ్రి 14 8-51 } దంగేటి నారాయణస్వామి కార్యదర్శి, వీరేశలింగీయ సమాజము.

ఇండియా గవర్నమెంటు

1958 సం॥ పు 3% ఋణము రు 50 కోట్లకు (దాదాపు) పరిమితము చేయబడినది

1951 ఆగస్టు 20 వ తేదీ ప్రారంభమై 1951 ఆగస్టు 22 వ తేదిగాని, తెలువకుండనే అంతకు ముందుగాగాని ముగింపబడును

జారీచేయు ధర రు 100/- లకు రు 100/- (వామినల్) దండాలు వసూలుగాగాని 1951-54 సం॥ పు 8% ఋణపత్రములుగాగాని తీసుకొనబడును

కూర్పుకు జాబులు చేసిన 1951-54 సం॥ పు 8% ఋణ పత్రములు

దండాక్రింద ప్రతి రు 100/- లకు రు 100/- (వామినల్) అంగీకరింపబడును

దరఖాస్తులు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు అందలి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలోను, ఇండియాలో ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను తీసుకొనబడును

పూర్తి వివరములకు పైన తెలిపిన యే ఆఫీసులకైనను, బ్రాంచీలకైనను, ట్రెజరీలకైనను వ్రాసి తెలిసికొనవచ్చును

డా॥ జంధ్యాల వెంకట సీతారామాంజనేయులు ఎం. ఎల్. సి., డి. ఎస్. సి, ఎ. ఐ. ఆర్. క్రి (లండన్)

న్యూయార్కులో సెప్టంబరు 8 న ఆరంభమయ్యే యువక రసాయనిక శాస్త్రజ్ఞుల అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు భారతప్రభుత్వ సహజసంపద, శాస్త్ర పరిశోధనలశాఖ వారిచే పంపబడుతున్నారు.

వీరి జన్మస్థలం రాజమండ్రి. ఆంధ్ర విశ్వవిద్యాలయపట్టభద్రులు. ప్రస్తుతం పూనాలోని జాతీయ రసాయనిక పరిశోధనాలయంలో పనిచేస్తున్నారు.

క్రీడారంగం:

అయిదవ క్రికెట్ 'టెస్టు' పోటీ

ఇంగ్లండు విజయం

లండన్, ఆగస్టు 19: దక్షిణాఫ్రికా జట్టుతో ఇక్కడి ఓవల్ గ్రౌండులో జరిగిన అయిదవ క్రికెట్ 'టెస్టు' పోటీలో ఇంగ్లండు జట్టు గెలుపొందారు. - ఈ ఉభయదేశాల జట్టులకు జరిగిన అయిదు టెస్టు పోటీలలో మూడింటిని ఇంగ్లండు జట్టు, ఒక పోటీని దక్షిణాఫ్రికా జట్టు గెలిచారు. ఒక పోటీ డ్రా అయినది.

ఆఖరి టెస్టు పోటీలో పోర్టర్సు ఈ క్రింది విధంగా ఉన్నది: దక్షిణాఫ్రికా 202, 154. ఇంగ్లండు 194, 6 వికెట్లకు 164 పరుగులు.

ఇంగ్లీష్ ఛానెల్ ఈతపోటీ

పోర్ట్‌స్టోన్, ఆగస్టు 19: గురువారంనాడు జరిగిన ఇంగ్లీషు ఛానెల్ ఈత పోటీలో ప్రథమ, తృతీయ, ఉత్కర్ష స్థానాలు సంపాదించిన ముగ్గురు ఈజిప్షియనులు గతరాత్రి తమ బహుమానాలను స్వీకరించడానికి నిరాకరించారు.

ఈతపోటీ 'డెయిలీమెయిల్' పత్రిక యాజమాన్యం క్రింద జరిగినది. ఆ పత్రిక ఈజిప్టు రాజు ఫరూక్‌పై పోగిస్తున్న అసత్య ప్రచారము, దూషణలపట్ల నిరసనగా వారు తమ బహుమానాలు నిరాకరించారు.

విల్లింగ్టన్ కప్ హాకీ

మద్రాసు, ఆగస్టు 19: విల్లింగ్టన్ కప్ హాకీ టూర్నమెంటులో పీటీ వారీసు రిక్రియేషన్ క్లబ్ జట్టుకు, బెంగుళూరు ఇండియన్స్ జట్టుకు గతి సాయంకాలం ఎస్. బి. ఎ. పి. లో రెండవ పర్యాయం జరిగిన ఫైనల్ ఆట డ్రా అయినది.

ఉభయ పక్షాలవారు చెరి ఒక గోలు చేశారు.

వుమన్స్ హాకీ ఫైనల్

గత సాయంకాలం ఎస్. యు. పి. లో జరిగిన కెథాలాల్ మణెక్ చంద్ వుమన్స్ హాకీ టూర్నమెంటు ఫైనల్ ఆట డ్రా అయినది. అందువల్ల సీనియర్స్ జట్టు, ఫామ్‌రాస్సు జట్టు ఆ కప్‌ను ఆరేసి నెలల తమవద్ద ఉంచుకొనడానికి నిర్ణయం జరిగినది.

మద్రాసు టెన్నిస్ లీగు

గత సాయంకాలం జరిగిన బాలుర టెన్నిస్ లీగు పోటీలలో మూడింటిని కాస్మోపాలిటన్ క్లబ్ జట్టు గెలిచారు. ఒక పోటీలో పార్కియన్ క్లబ్ గెలుపొందినది.

బొంబాయి బాడ్మింటన్ ఛాంపియన్ షిప్

బొంబాయి, ఆగస్టు 18: డబ్ల్యు. ఐ. ఎ. ఓపెన్ బాడ్మింటన్ టూర్నమెంటు ఫైనల్‌లో ఈరోజున హెచ్. ఫెరేరా 15-10, 15-10 స్కోరుతో బర్జార్ ఫ్రాఫ్‌ను ఓడించారు. పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో ఎస్. ఇ. లూయీ 15-4, 15-8 స్కోరుతో వి. ఎక్స్. ఓ.ను ఓడించారు.

"మిస్టర్ యూనివర్స్" పోటీ

కలకత్తా, ఆగస్టు 18: ఇండియా "మిస్టర్ హెర్క్యులిస్" బిరుదం గెలిచిన మనోహర్ ఎయిర్ ఇంగ్లండులో జరుగనున్న "మిస్టర్ యూనివర్స్" పోటీలో పాల్గొనే నిమిత్తం ఆగస్టు 22వ ఇక్కడినుండి లండన్‌కు బయలు దేరుతున్నారు. "మిస్టర్ యూనివర్స్" పోటీ ఆగస్టు 31, సెప్టెంబరు 1, 2 తేదీలలో జరుగుతుంది.

ప్రకాశంగారి నివాసం

మద్రాసు, ఆగస్టు 18: మౌంటు రోడ్డు ప్రభుత్వ భవనంలో గ్రాండ్ ఎవిన్యూ క్వార్టర్సునుండి టంగుటూరి ప్రకాశంగారు తమ నివాసాన్ని అదే ఆవరణలో వాలాజా గేటు వద్దనున్న వేరొక యింటిలోనికి మార్చారు. ఈ యింటిలో పూర్వం ఎస్. ఎస. వరదాచారిగారు వుండేవారు. ప్రకాశంగారి ప్రస్తుత టెలిఫోన్ నెం. 84858.

రైల్వేమంత్రితో జయప్రకాశ్ సమావేశం

ఒక గంటకుపైగా చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 18: అ. భా. రైల్వే ఫెడరేషను అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు నేడు రైల్వేశాఖమంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారితో కలిసికొని ఒక గంటపైగా మాట్లాడారు. నేటి సంభాషణలు ఉపక్రమణికలు మాత్రమేనని, ఆగస్టు 29న జేదీన క్రమంగా సంభాషణలు ప్రారంభ మవుతుందని తెలుస్తున్నది.

రైల్వే ఫెడరేషను వారు చాలా సమస్యలను, ముఖ్యంగా పండిత నెహ్రూతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపినప్పుడు శ్రీ జయప్రకాశ్ గారు లేదనీనివి సమస్యలను చర్చకు తీసికొనవిస్తారని తెలుస్తున్నది. ఈ సమస్యలను చర్చించడానికి శ్రీ అయ్యంగారు అంగీకరించారని వారిపై మెమొరాండం సమర్పించాల్సిందని కోరారని తెలుస్తున్నది.

ఈ సమస్యలేవనగా: (1) అన్నితరగాలను రాయబారాల మూలంగా పరిష్కరించడానికి శాశ్వతమైన యేర్పాటు (2) రాయబారాలు విఫలమైనప్పుడు జాతీయం చేయబడినట్టి, ప్రభుత్వం నిర్వహిస్తున్నట్టి సంస్థలలో పరిష్కార నిర్ణయంచేసే అవకాశము (3) జాతీయం చేయబడినట్టి, ప్రభుత్వం నిర్వహిస్తున్నట్టి సంస్థలలో ఒక్క యూనియనులేక ఒక్క ఫెడరేషనుమాత్రమే ప్రభుత్వమువారు రాయబారాలకు జరపడానికి అర్హమైన సంస్థగా గుర్తింప బడవలెనా? బయటివుడల ఈ యూనియనునుగాని, ఫెడరేషనును గాని ఎలా ఎంచుకోవాలి. (4) జాతీయం చేయబడిన రైల్వేసంస్థల నిర్వహణలో కార్మికుల స్థానము (5) భారత రైల్వేల నిర్వహణాన్ని ఒక స్వతంత్రసంస్థ(పబ్లిక్ కార్పొరేషను) పరం చేయాలి.

నెహ్రూకు మధ్యప్రదేశ్ యువకుల తోడ్పాటు

నాగపూరు, ఆగస్టు 18: ప్రస్తుత కష్టాలనుండి భారతదేశాన్ని గట్టెక్కించగల నెహ్రూ నాయకత్వానికి ముఖ్యప్రతిపక్ష యువకులు తోడ్పడతారని హామీయిచ్చే నిమిత్తం ఇచ్చటివిద్యార్థి సంఘ ప్రతినిధులు మన వర్కర్లును 'నెహ్రూ జాతీయరంగం'అనే సంస్థను స్థాపించారు.

ఈ కిష్టు సమయమున జాతీయ అంతర్జాతీయ రంగాలు రెంటిలోను దేశ వ్యవహారాలను తీర్చి దిద్దగల నాయకుడు పండిత నెహ్రూగారు ఒక్కరే నని వక్తలు ఉపన్యసించినవారు ఉద్ఘాటించారు. ఇప్పుడు కాంగ్రెసులో యేర్పడిన విషమపరిస్థితి కంటెటికి అవకాశము చేకూర్చువిధముగా శ్రీ టాండన్‌గారును, పండిత నెహ్రూగారును రాజీపడి ఈ విషమ పరిస్థితిని తొలగించాలని వక్తలు కోరుతూ చెప్పారు. నాగపూరులో సెప్టెంబరు 8, 9 తేదీలలో ఏ. ఐ. సి. సి. సభ జరుగునప్పుడు ఈ 'నెహ్రూ జాతీయరంగం' వారు సభలద్వారాను, ప్రదర్శనల ద్వారాను తమ అభిప్రాయాలను ప్రజలలో వ్యాపింపజేస్తారని సభలో ప్రకటన జరిగింది.

మధ్యప్రదేశ్ హోంమంత్రి రాజీనామా

నాగపూర్, ఆగస్టు 18: మధ్యప్రదేశ్ హోంమంత్రి, ముఖ్యమంత్రి పండిత శుక్లాకు నేటి రాత్రి తమ రాజీనామాను సమర్పించారు. రేపు గవర్నరును కలుసుకుంటారు.

పండిత మిశ్రా తన రాజీనామాను ముఖ్యమంత్రి శుక్లాకు అందజేసినట్లు తెలుస్తున్నది.

యుద్ధ స్మారకచిహ్నం

మిలిటరీకి అప్పగించాలని కార్పొరేషన్ ఉద్దేశ్యం

మద్రాసు, ఆగస్టు 18: బీచిలోనున్న దాదాపు రెండులక్షల రూపాయల వ్యయంతో నిర్మింప బడిన యుద్ధ స్మారకం, ప్రస్తుతం కార్పొరేషను వారిచే నిర్వహింప బడుతోంది. దాని రక్షణ కార్యమును కార్పొరేషను వారి కంటే మిలిటరీవారు ఎక్కువ సమర్థముగా కొనసాగింప గల్గుదురనే ఉద్దేశ్యంతో ఆ స్మారకం నిర్వహణ బాధ్యతను మిలిటరీకి ఒప్పగించడానికి కార్పొరేషను ఉద్దేశిస్తున్నది. ఈ విషయమై ప్రభుత్వం అంగీకారము పొందుటకు రాబోవు సమావేశంలో ఒక తీర్మానం కూడా రాగలదని తెలుస్తోంది.

దొంగసారాయి కేసు

మద్రాసు, ఆగస్టు 18: పెరంబూరు రైల్వే స్టేషను సమీపమున యీనాటి ప్రాద్దున 80అమ్మలను స్త్రీ భోజనం బుట్టక్రింద 60 డ్రామముల సారాయిమును దొంగతనముగా సుంచుకొని యున్నందుకు పోలీసులు ఆమెను అరెస్టు చేశారు.

మద్రాసు, ఆగస్టు 18: అమింజకరైవద్ద కొయంచేడు గ్రామానికి చెందిన దయాళన్ అనే 6 యేండ్ల బాలుడు నిన్న మధ్యాహ్నం మద్రాసునుండి బయటపోరికి పోతున్న లారీ క్రింద ప్రమాదవశమున పడి వెంటనే మరణించెను. ఈ సందర్భమున లారీ డ్రైవరును పోలీసులు అరెస్టుచేసి యున్నారు.

'కాంగ్రెస్‌నే ప్రజలు బలపరచాలి'

కర్నాటక సంచారంలో టాండన్. ఉద్బోధ

బీజాపూరు, ఆగస్టు 18: యావత్ప్రజలు కాంగ్రెస్ పతాక క్రిందులో ఏకమై పతాక గౌరవ ప్రతిష్ఠలను రక్షించి పోషించాలని కాంగ్రెసు మహాధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌గారు నిన్న యిచ్చట ప్రభుత్వ ఉన్నత పాఠశాలా భవనముపై జాతీయ పతాకను ప్రతిష్ఠిస్తూ ఉద్బోధించారు.

"కాంగ్రెసులో ఎన్నిలోపాలున్నా కాంగ్రెసు ఎన్ని పొరపాట్లు చేసినా అది దేశమువందలి సంస్థ లన్నిటికంటె పెద్దది. బలీయమైనది, పురాతనమైనది. దేశానికి పన్నెండుకంటేవారైన వ్యవసాయదారుల స్థితిని బాగుపరచడానికి కాంగ్రెస్ పథకాలను అమలుచేసింది. ఇదివరలో జమీందారులు రయితులనుండి నిర్దయాత్మకంగా డబ్బు సుంజాతూ వుండేవారు. ఈ బాధను కాంగ్రెసు తగ్గించింది. జమీందార్లు సేద్యగాండ్రకు ప్రభుత్వానికి అడ్డంగా వుండడం మాత్రమే గాక భూమిలో పచ్చే ఆదాయంలో విస్తారభాగాన్ని సంగ్రహిస్తూ వుండేవారు." అని శ్రీ టాండన్‌గారు ప్రకటించారు.

ఇప్పుడు శ్రీ టాండన్‌గారు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళప్ప బంకట్రావు కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పగారలతో కర్ణాటకంలో పర్యటిస్తున్నారు. నిన్న వారు బీజాపూరు-హోలూరు రోడ్డు మీద విజయ కళాశాల భవనానికి శంకుస్థాపన చేశారు.

తరువాత శ్రీ టాండన్‌గారు హరిజనాభ్యుదయానికి ద్రవ్యాన్ని సమర్పించే పథలో ఉపన్యసిస్తూ హిందూ సంఘములనుండి అస్పృశ్యతను తొలగించడానికి తీవ్రంగా కృషి చేయాలిసిందని కాంగ్రెస్ వర్కర్లను కోరారు. తమలో కలకుల భేదాలను హరిజనులు తొలగించుకొని సంఘములలో యితరులతో సమానులుగా జీవించడం నేర్చుకోవాలన్నారు.

సాయం సమయమున శ్రీ టాండన్‌గారు పరివార సమేతంగా నాగల్‌కోటకు వెళ్లారు.

కాంధీశీక యోగక్షేమాల బిల్లు

సెలెక్టు కమిటీకి నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 18: కాంధీశీక యోగక్షేమాల బిల్లును పార్లమెంటు నేడు సెలెక్టు కమిటీకి పంపింది.

పరిశ్రమల మంత్రి శ్రీ హరిశ్చంద్ర మహతాబ్ టారిఫ్ కమిషన్ బిల్లును పార్లమెంటులో చర్చకు ప్రతిపాదించారు. దీనిని సెలెక్టు కమిటీవారు పరిశీలించి యిచ్చారు. ప్రభుత్వం వారు సెలెక్టు కమిటీవారు సూచించిన సవరణలను ఆమోదించారని శ్రీ మహతాబ్ వెల్లడి చేశారు.

జపాన్ శాంతిసంధి సమావేశం

భారతప్రభుత్వ ఆక్షేపణలకు అమెరికా సమాధానం

పారిస్, ఆగస్టు 18: జపాను శాంతి సమాధానాన్ని గూర్చి ఇండియా పలికిన్చిన అనుమానాలకు అమెరికా తన ప్రత్యుత్తరాన్ని ఫ్రెంచి వార్తాపంపకిల్లీనివిశేషి వారిస్‌కు ఒక వార్తను పంపారు.

ఈ వార్తనుబట్టి ఫొర్మోజా విషయమై శాన్‌ఫ్రాన్సిస్కో సభలో ఏమీ కూట్లాడేందుకు వీలు లేదని, అది ప్రధానమంత్రి పంబంధమైన విషయమని అమెరికా ఇండియాకు తెలియజేసినట్లు తెలుస్తున్నది.

అమెరికాలో ఇండియా రాయబారిగా వున్న శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ వచ్చే సోమవారంనాడు ఢిల్లీకి వస్తున్నది. ఆమె వచ్చినతర్వాతగాని, ఇండియా శాన్‌ఫ్రాన్సిస్కో సభకు పోయేది, పోనిది లేదు అని తెలిసిలేదని వ్రాస్తున్నారు.

జపాన్ ప్రతినిధులు

టోకియో, ఆగస్టు 18: జపాన్ శాంతి ఒడంబడిక సమావేశానికి ప్రధానమంత్రి శ్రీ షిగేరు యోషిదాను జపాను ప్రతినిధివర్గానికి నాయకుడుగా పంపాలని జపానుపార్లమెంటు ఈవేళ రాత్రి నిశ్చయించింది. ప్రతినిధి వర్గంలో ఎనుగురు పర్యులుగా పుండవలసినది కూడా పార్లమెంటు నిశ్చయించింది.

పోలెండు సమ్మతి

లండన్, ఆగస్టు 18: శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో పోలండుగూడా పాల్గొనదలచి, ఆహ్వానాన్ని ఆమోదించినట్లు వార్సా రేడియో ప్రకటించింది.

బాలిక్ ప్రతినిధివర్గానికి అధికారం ఉపవిదేశాంగమంత్రి స్టీఫెన్ వర్జోవిస్కీ నాయకత్వం వహిస్తారు.

వియత్‌నాంరాష్ట్రాలకు ఆహ్వానం

లండన్, ఆగస్టు 18: ఈ 24 గంటలలో ఇండో చైనా రాష్ట్రాలకు వియత్‌నాం, లావోస్, కంబోడియా రాష్ట్రాలకు శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి హాజరు కావలసిందిగా ఆహ్వానాలు వెళ్లగలవని తెలుస్తున్నది.

యుద్ధస్మారకచిహ్నం

మిలిటరీకి అప్పగించాలని కార్పొరేషన్ ఉద్దేశ్యం

మద్రాసు, ఆగస్టు 18: బీచిలోనున్న దాదాపు రెండులక్షల రూపాయల వ్యయంతో నిర్మింప బడిన యుద్ధ స్మారకం, ప్రస్తుతం కార్పొరేషను వారిచే నిర్వహింప బడుతోంది. దాని రక్షణ కార్యమును కార్పొరేషను వారి కంటే మిలిటరీవారు ఎక్కువ సమర్థముగా కొనసాగింప గల్గుదురనే ఉద్దేశ్యంతో ఆ స్మారకం నిర్వహణ బాధ్యతను మిలిటరీకి ఒప్పగించడానికి కార్పొరేషను ఉద్దేశిస్తున్నది. ఈ విషయమై ప్రభుత్వం అంగీకారము పొందుటకు రాబోవు సమావేశంలో ఒక తీర్మానం కూడా రాగలదని తెలుస్తోంది.

దొంగసారాయి కేసు

మద్రాసు, ఆగస్టు 18: పెరంబూరు రైల్వే స్టేషను సమీపమున యీనాటి ప్రాద్దున 80అమ్మలను స్త్రీ భోజనం బుట్టక్రింద 60 డ్రామముల సారాయిమును దొంగతనముగా సుంచుకొని యున్నందుకు పోలీసులు ఆమెను అరెస్టు చేశారు.

మద్రాసు, ఆగస్టు 18: అమింజకరైవద్ద కొయంచేడు గ్రామానికి చెందిన దయాళన్ అనే 6 యేండ్ల బాలుడు నిన్న మధ్యాహ్నం మద్రాసునుండి బయటపోరికి పోతున్న లారీ క్రింద ప్రమాదవశమున పడి వెంటనే మరణించెను. ఈ సందర్భమున లారీ డ్రైవరును పోలీసులు అరెస్టుచేసి యున్నారు.

మధ్యప్రాచ్య రక్షణకు బ్రిటన్ వ్యూహం

అమెరికా, ఫ్రెంచి ప్రభుత్వాల ఆమోదం

లండన్, ఆగస్టు 19: మధ్యప్రాచ్యంలో తన ప్రాబల్యాన్ని పునరుద్ధరించుకోటానికి బ్రిటన్ ఒక కొత్త వ్యూహం పన్నుతున్నట్లు తెలుస్తున్నది. తన పర్యవేక్షణక్రింద మధ్యప్రాచ్య రక్షణసంఘాన్ని ఒకదానిని (మిడిల్ ఈస్టు డిఫెన్సు కౌన్సిలు) ఏర్పాటుచేసి అట్లాంటిక్ వ్యవస్థకు దానిని అనుబంధించాలని బ్రిటన్ సంకల్పం. ఈ పథకానికి అమెరికా ఫ్రెంచి ప్రభుత్వాలుకూడా ఆమోదించినట్లు తెలుస్తున్నది. ఒకవంక అట్లాంటిక్ వ్యవస్థలో చేరాలన్న టర్కీ వాంఛను తీర్చడానికీ, మరోవంక మధ్యప్రాచ్యంలో బ్రిటన్ ప్రాబల్యాన్ని పునరుద్ధరించ డానికీ కూడా ఈ పథకం ఉపకరిస్తుంది.

పొదీ అరేబియా, ఇరాక్, జోర్డాన్ ఈ మూడు రాజ్యాలను కలిపి ఒక ప్రత్యేకవర్గంగా ఏర్పాటు చేయాలని ఈజిప్టు మిగతా తక్కిన రాజ్యాలన్నిటినీ మరో ప్రత్యేకవర్గంగా నిర్మించాలనీ, ఈ రెండువ్యవస్థలను పరస్పరం అనుబంధించి రెంటికీ తాను నాయకత్వం వహించాలనీ బ్రిటన్ ఉద్దేశ్యం అయివున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. పొదీ అరేబియా, ఇరాక్, జోర్డాన్లను ప్రత్యేకవర్గంగా ఏర్పాటు చేయటంవిషయమై ఫ్రాన్సు రాయబారాలుకూడా ప్రారంభ మైనాయి. అంగ్లో-ఈజిప్టన్ ఒడంబడిక, సూయెజ్ కాలువపై నిర్బంధాలు, ఈ మొదలైన విషయాలలో ఈజిప్టుకు బ్రిటన్‌కు అభిప్రాయాభేదాలు ఏర్పడినట్లు ఈజిప్టును కూడా కారణం అయినట్లు తెలుస్తున్నది.

ఈజిప్టు మంత్రికి మారిసన్ లేఖలు

కైరో, ఆగస్టు 18: బ్రిటను విదేశాంగ మంత్రి హెర్బర్ట్ మారిసన్ స్వయంగా వ్రాసిన రెండు ఉత్తరాలను కైరోలో వున్న బ్రిటిష్ రాయబారి ఈజిప్టు విదేశాంగ మంత్రికి అందజేశారు.

ఇవి ఆంగ్లో-ఈజిప్షియన్ తిరుగుబాటునుగూర్చినవని భావించబడుతున్నది.

టర్కీ దోరణిపట్ల ఈజిప్టు అసంతృప్తి

కైరో, ఆగస్టు 18: సూయెజ్ కాలువపై ఈజిప్టు విధిస్తున్న నిర్బంధాలను గురించి భద్రతామండలిలో బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని టర్కీ బలపరచటం తమకు చాలా అసంతృప్తి కల్గించిందనీ, టర్కీ తన వైఖరిని సవరించుకోడానికి యింకా తరుణం మీరిపోలేదనీ ఈజిప్టు విదేశాంగ మంత్రి పాలాఎల్ దన్‌హాసా ఈవేళ పొచ్చరిక చేశారు.

కొరియాసమస్య

అమెరికన్ రిపబ్లికన్ పక్ష సెనేటర్ల సూచన

వాషింగ్టన్, ఆగస్టు 19: ఎనిమిదిమంది అమెరికన్ సెనేటర్లు నేడు మెక్కార్థర్ బర్తరఫు విచారణను గూర్చి పబ్లిసిటీగా ఒకనివేదికను ప్రకటిస్తూ, అందులో కొరియాసమస్యా పరిష్కారస్వరూపం ఎట్లాదిగా వుండాలో వివరించారు. యాలూనదికి దక్షిణంగా ఎట్టి పరిష్కారం కుదిరినా అది సైనికశక్యోన్మీలుల విజయమే కాగలదని వీరు ఉద్ఘోషించారు.

ఈ ఎనిమిదిమంది సెనెటర్లు అమెరికా రిపబ్లికన్ పార్టీకి చెందినవారు. తమ నివేదికలో వీరు యాల్టా ఒప్పందాన్ని, ట్రూమన్ పరిపాలనను, అచిసన్ విదేశాంగ విధానాన్ని తీవ్రంగా ఖండించారు. రిపబ్లికన్ పక్షపాత ప్రారంభ మైన స్వాతంత్ర్యవిధానం ట్రూమన్ పరిపాలనలో మరీ తీరుగా కొనసాగిపోయిందని, స్టేటుకాళులో కమ్యూనిస్టుల దూరి అమెరికా విదేశాంగ విధానాన్ని ఆసియాఅంతటా అప్రతిష్ఠపాలు చేశారని వీరు ఇందులో పేర్కొన్నారు.

జనరల్ మెక్కార్థర్‌ను పదిలించి తీసివెయ్యడం అమెరికా పరువు ప్రతిష్ఠలకు తగినదిగా లేదని వీరి అభిప్రాయం. మెక్కార్థర్ ఇతర శాఖాల నిర్ణయం ఎట్లావున్నా, శాంగ్‌సు గూర్చి ఆయన అన్నమాటలూ అక్షరాలా నిజమని వీరు నిమ్మరుగున్నారు. ఆసియాఖండంలో కమ్యూనిస్టు వ్యతిరేకులైన మహాపురుషులకు శేఖర ప్రాయమైనవాడు శాంగ్‌కైషేక్ అని మెక్కార్థర్ అభిప్రాయం. అదే తమ అభిప్రాయం గూడా నని వీరు ఇందులో పేర్కొన్నారు.

రష్యా సైనికబలం: ఉడ్రోవ్యాట్ వివరణ

లండను, ఆగస్టు 19: "రష్యాకు 215 సైనిక పటాలాలు, 40 శతఘ్ని పటాలు ఉన్నాయని బ్రిటిషు గూఢచారులు తెలియజేసిన సమాచారం అక్షరాల నిజం. దీన్ని ఖండించడానికి ఎంతమాత్రం ఆస్కారం లేదు. ఈ లెక్కలు అబద్ధం అని క్రెమ్లిన్ ఖండించలేదనే విషయం గమనించదగింది." అని బ్రిటన్ యుద్ధశాఖ పరోక్షకార్యదర్శి వుడ్రోవియాట్ ఈవేళ ఇక్కడ అన్నారు.

గాంధిజీపై చర్చిల్ అపభ్రంశ రచన

సుశీలానాయర్, ప్యారీలాల్ ఆక్షేపణపంపే సూచన

[ఆంధ్రపత్రిక విశేషము]

న్యూఢిల్లీ, ఆగస్టు 17: గాంధీజీని గూర్చి ఈమధ్య ఒక పుస్తకంలో మాజీ బ్రిటిష్ ప్రధాని చర్చిల్ వ్రాసిన అపభ్రంశపు వ్రాతలను ఇచ్చట విరసిస్తున్నారు.

1943 లో గాంధీజీ ఉపవాసదీక్ష వహించడంలో మొండితనం కారణం కల్పించిందని, దాన్ని గూర్చి ప్రపంచమంతా మహా ఘనంగా ప్రచారం జరిగినా అందులో ఘనతేమీ లేదని, ఆయన ఆ ఉపవాసం కాలంలో నీళ్లు త్రాగినప్పుడల్లా గ్లూకోజు తీసుకుంటూ వుండేవాడని చర్చిల్ ఆ పుస్తకంలో వ్రాశాడు.

ఇక ఆయన ఆ ఉపవాసాన్ని ఎందుకు విరమించాడో అన్న విషయాన్ని గూర్చి చర్చిల్ వ్రాసిన వ్రాతలు మరీ అపభ్రంశంగా వున్నాయి. గాంధీజీ పట్టుదలకన్నా గట్టిపట్టు తానూ తన ప్రభుత్వమూ పట్టవలసేదని, ఇతలాభం లేదని ఆయన ఆ ఉపవాసదీక్ష వదిలిపెట్టాడని ఈ చర్చిల్ వ్రాశాడు.

చర్చిల్ ఈ అపభ్రంశపు వ్రాతల్లో ఒక మాటగూడా నిజమైంది లేదు. గాంధీజీ గ్లూకోజు తీసుకున్నాడన్నదీ అబద్ధమే; చర్చిల్ ప్రభుత్వం మొండితనాన్ని మూలి ఉపవాసాన్ని విరమించాడన్నదీ అబద్ధమే. ఈ విషయమై డా॥సుశీలానాయర్, శ్రీప్యారీలాల్‌లు ఆయనకు అధికారము తెలియ జేయగలరని, తన యీ పిచ్చి వ్రాతలు నిజం కాదంటూ ఒక ప్రకటన చేయవలసిందిగా కోరగలరని తెలుస్తున్నది.

జమైకాలో తుపాన్ బీభత్సం

మియామీ, ఆగస్టు 18: జమైకా రాజధాని అయిన కింగ్‌స్టార్న్‌లో గత రాత్రి తుపానువచ్చి విపరీతంగా నష్టం సంభవించింది. రేవులో అనేక పడవలు మునిగిపోయాయి. విమాన శ్రయం చాలా భాగం విధ్వంసం అయినట్లు తెలుస్తున్నది. అధమం 40 మంది అయినా తమ ప్రాణాలు కోల్పోయి ఉంటారని తెలుస్తున్నది. ఆ తుపాను ఫలితంగా వందలాది గృహాలు ధ్వంసమైనవని. వేలకొలది ప్రజలకు ఆశ్రయం లేకుండా పోయినది. ఆ గాలి గంటకు 120 మైళ్ళు వేగంతో వీచినదట. దరిద్రాతిశయమైన పోర్ట్ రాయల్ నగరం సంపూర్ణంగా ధ్వంసమైనది. విదేశాలతో టెలిఫోన్, రేడియోసంబంధాలు విచ్ఛిన్నమైనవి.

యూరప్‌కు అమెరికా ఆర్థిక సహాయం తగ్గింపు

వాషింగ్టన్, ఆగస్టు 17: యూరప్‌కు ఆర్థికంగా సహాయం చేయడానికి కేటాయించిన మొత్తంలో 850 మిలియన్ డాలర్లను అమెరికా ప్రతినిధి సభ తగ్గించింది. మొత్తం ఈ సహాయానికి కేటాయించిన మొత్తం 784 కోట్ల 87 లక్షల 50 వేల డాలర్లు.

పశ్చిమ బెంగాలు సాయుధ పోలీసు అరెస్టు

ఖరగ్‌పూర్, ఆగస్టు 18 పంపూరా అనే రైలుస్టేషన్‌లో గూడ్సు పెట్టెలోంచి ఆహారధాన్యాలు దొంగిలించిన నేరానికిగాను ఒకవ్యక్తిని అరెస్టు చేశారు. తూర్పు పశ్చిమ బెంగాలు సాయుధ పోలీసులలానికి చెందిన వాడిని తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్ ఎన్నికలు

లక్నో, ఆగస్టు 18: ఉత్తర ప్రదేశ్‌లో అదివరకు ప్రకటించినట్లు ఎన్నికలు అక్టోబరులో జరగకపోవచ్చునని, 1952 ఫిబ్రవరిలో జరగవచ్చునని తెలుస్తున్నది.

సింహళ భారతీయులు

కొలంబో, ఆగస్టు 18: సిలోను పౌరసత్వచట్టాన్ని అనుసరించి తమ్ము నమోదు చేసుకొని కారణంగా దాదాపు లక్షమంది భారతీయులకు శాశ్వతిక అధివాసపు హక్కులు సిలోను ప్రభుత్వం నిరాకరించ వచ్చునని టైమ్సు ఆఫ్ సిలోను పత్రిక వ్రాస్తున్నది.

కేరళలో బియ్యం రేషన్ తగ్గింపు

త్రివేంద్రం, ఆగస్టు 18: రాష్ట్రంలో ధాన్యం నిల్వలు అంతంత మాత్రంగా ఉన్న కారణంగా తిరువాన్కూరు కొచ్చిన్ ప్రభుత్వం రేషన్‌లో బియ్యంపాలు తగ్గించి మనిషికి 4½ ఔన్సులు మాత్రమే ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఇదివరకే గోధుమలు మరో 4½ ఔన్సులు ఇస్తారు.

పొరస్వాతంత్ర్యసభ

నాగపూరు, ఆగస్టు 18: అ. భా. పొరస్వాతంత్ర్య సభ నాగపూరులో ఆగస్టు 25, 26 తేదీలలో జా. న్యాయప్రసాద్ ముఖర్జీగారి అధ్యక్షతన జరుగుతుంది.

వాణిజ్యాసుమతిబోర్డు

న్యూఢిల్లీ, ఆగస్టు 18: అఖిలభారత వాణిజ్య పరిశీలనబోర్డు స్థానమున గూర్చి ప్రభుత్వంవారు నియమించిన పరిశీలనసంఘం నేటినుండిపని ప్రారంభించింది. శ్రీ అనంతశయనం అయ్యంగారు ఈ సంఘం అధ్యక్షులు.

కాంగ్రెస్‌నుంచి నిష్క్రమణకు కారణాలు

ఆచార్య కృపలానీ వివరణ

ముదరాసు, ఆగస్టు 19: "కాంగ్రెస్ ప్రజలకు చేసిన వాగ్దానములను విలబెట్టవందుకు దేశం నానాటికీ క్షీణించి గుర్తుకు వస్తూవున్నందుకు మా లో కొంతమంది బయటకువచ్చి కొత్తపార్టీ స్థాపించుటకు నిశ్చయించాము. గాంధీగారు దేశమునకు ఇచ్చిన పిలుపు పేరు ప్రతిష్ఠలను ఉద్ధరించుటయే ఈ పార్టీ ఆశయం" అని కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ నాయకుడు శ్రీ ఆచార్య కృపలానీ నిన్న తమిళనాడు ప్రజాపార్టీ మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. ఆర్. వి. ఆచారి స్వాగతోపన్యాసం పంఠించగా శ్రీ కృపలానీ ఉపన్యసిస్తూ ఇంకా యిలా అన్నారు.

కొత్తపార్టీ గురించి చెప్పేముందు మేము కాంగ్రెసునుండి బయటకు వచ్చుటకుగల కారణాలను తెలుసుకొనుట అవసరం. దేశం పూర్వగౌరవంతో తులతూగుతుందని స్వాతంత్ర్యంకోసం పోరాడాం. స్వాతంత్ర్యం లభించింది. మనం ప్రజలకు అనేక వాగ్దానములుచేశాం. కనీసం తీరినా నవరసములను సప్లయి చేస్తామన్నాం. వాటిలో ఏళ్లు గడిచి పోయాయి. జాతీయ ప్రభుత్వానికి అనేక కష్టాలు ముఖ్యంగా దేశ విభజన ఫలితంగా అనేక కష్టాలు వచ్చాయి. అయినప్పటికీ ప్రజలు ఈ దశకు కాపటానికి అవకాశం కలిపించరు. పంట త్పరం పంటత్పరానికి అహోరాత్రమన్ గట్టి ధర పెట్టితే కాలకేంద్రి పోతుందన్నమాట. ఆహార మంత్రి వర్గము ఇటీవల కొన్ని అంశాలను ప్రకటించింది. దానిలో జనాభా ఆహార ధాన్యాల ఉత్పత్తి అంశాలువున్నాయి. పెద్ద వాళ్లకు 16 ఔన్సులు పిల్లలకు 8 ఔన్సుల చొప్పున రేషన్ చూస్తే 25 లక్షల టన్నుల మిగులు కలిపించింది. ఈ విషయమును ప్రస్తావించగా ఆహారమంత్రి "మా దేశకలహాంశాస్తి" యని మాపం వహించాడు. రదదా పంఘంవారుకూడా పంట దిగుబడి, పంట విస్తీర్ణం తగ్గిందని తెలిపారు. అదీగాక ప్రభుత్వం ఉత్పత్తిదారులకు గిట్టుబాటు అయ్యేధర ఇచ్చుట లేదు. ఇక్కడిస్థితి ఎల్లావుందో బాగా అంతగా తెలియదు. గుజరాతులో పసుగ్రామం ధర

వరంగల్లులో ఫూల్‌చంద్ గాంధీ ఉద్బోధలు

వరంగల్, ఆగస్టు 18: హైద్రాబాద్ స్థానిక స్వపరిపాలనా మంత్రి ఫూల్ చంద్ గాంధీగారు నిన్న ఇచటికి వచ్చారు. స్థానిక అజంజాహీ మిల్లు వారు ఇటీవల కార్మికులకై నూతనంగా నిర్మించిన లేబర్ కాలనీలో పెనుకబడి ఉంటూ వస్తున్న "కార్మికుల మిల్లు" అస్తిత్వంవల్ల అతి దుర్వాసన ఏర్పడి, చుట్టుప్రాంతముల నివసించువారికి ఏర్పడిన క్లిష్టతను మంత్రిగారి దృష్టికి కొనిరాగా పరిశీలించుటకు వారచటకు వచ్చారు. కాంగ్రెసు కార్యకర్తలు, మంత్రిగారి వెంట నుండి పరిస్థితులను వివరించారు. సైకార్మిక సంఘం—వద్ద ఏర్పాటు చేయబడిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ మంత్రిగారు, కోనుమిల్లు ఎత్తివేతను గూర్చి తాము హామీ ఇస్తున్నామని చెప్పారు. ఇతర ప్రదేశంలో కోనుమిల్లువారికి 'స్థలము' నిచ్చుటకై జిల్లా కలెక్టరు శ్రీ రాజబాడెగారికి తెల్పియున్నామనీ, త్వరలోనే అన్ని ఏర్పాట్లూ పూర్తి చేయబడి మిల్లు ఎత్తివేయబడునని, తెలిపారు. నిమ్నట, గాంధీగారు బందలీ రాజఫోర్ అయిల్ మిల్లు సందర్శించారు. ఈ మిల్లు నగరమధ్యంలో ఉన్నందువలన, ఆ మిల్లువలన వస్తాలనుగూడా మంత్రిగారు పరిశీలించారు.

స్థానిక హైద్రాబాద్ హిందీ ప్రచారసభవారి కృషివలన ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో ఏర్పాటు చేయబడిన హిందీబోధన క్లాసులను ఫూల్ చంద్ గాంధీగారు ప్రారంభించారు. "త్వరలోనే రాష్ట్రభాషగా" ఆవరణలోనికి రానున్న హిందీ ప్రాముఖ్యతను బాగుగా వివరిస్తూ ప్రచార సంస్థవారి కృషిని ప్రశంసించారు.

నేటి సాయంకాలం నిటి కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో శ్రీ మంత్రిగారికి కొన్ని విజ్ఞప్తులు అందచేయబడినవి. రోడ్డు, కానిటేషన్ వైద్యసదుపాయము, నీటి సప్లయి, విద్యా సౌకర్యము, రైట్లు మొదలగు వాటికి పరిఅయిన ఏర్పాట్లులేనందువ ఉరుసు, కరీంబాద్ ప్రజలు పొందుతున్న కష్టనిష్ఠురాలను వివరించు మెమొరాండమును సంగా లక్ష్మీనారాయణగారు మంత్రిగారికి అందజేశారు, రైల్వే గేటుక్రింద నివసిస్తున్న ప్రజలకున్న ఆటంకాలనుగూర్చి యం. యాదగిరి ప్రభృతులు మెమొరాండమును అర్పించారు. వాటికి మంత్రిగారు తగురీతిని సమాధానమిచ్చారు.

సాయంకాలం గం. 7½ లకు కాళయ్యగారి తోటలో ఇ. యం. రావుగారి అధ్యక్షతన జరుపబడిన బహిరంగ సభలో ఫూల్ చంద్ గాంధీగారు నేటి కాంగ్రెసులోని విభిన్నశక్తుల కార్యకలాపాలను సమీక్షించారు. పరిఅయిన ఆవరణ విధానంతో వ్యాపకాయికమైన కక్షలతో రైతులకు అవసరమైన సౌకర్యములు కల్పించి, దేశాన్ని తిండిబట్టలకు కొదవ లేకుండా చేయడం కాంగ్రెసు ధ్యేయం అన్నారు. కాంగ్రెసు ఆగ్రవాయకులలోని విభేదాలను ప్రస్తావించి శ్రీగాంధి ఇలా అన్నారు. ఆపేరి వ్యక్తిగత విభేదాలు కాంగ్రెసు యొక్క ఆశయాదర్శముల నాచరణలో మంచుటకు తోడ్పడటం లేదు. అంతేమాత్రాన కాంగ్రెసు ఆదర్శ పతనం పొందిందనుకోవడం పొరపాటు. కాంగ్రెసు ఆదర్శముల పట్ల సద్భావం గల కాంగ్రెసేతరులకై కాంగ్రెసు భవన ద్వారాలు ఎప్పుడూ తెరవబడే ఉన్నాయి, కాంగ్రెసులో ఉన్నా, వెలుపల ఉన్నా నిందించ దలచిన వారికి ప్రత్యేక కార్యమేమీ ఉండదు" అని వారన్నారు. హైదరాబాదు కాంగ్రెసు వ్యవహారాలను గూర్చి ప్రస్తావిస్తూ, సంస్థాన కాంగ్రెసులో పురోగాములు అపూర్వ విజయాన్ని సాధించారనీ, కాంగ్రెసు అంటే, జాగీర్దారుల, భూస్వాముల, ధనికుల సొత్తసంస్థ కాదని నిర్వచించారనీ చెప్పారు.

"ఈ జాల్లు సంవత్సరాల కాంగ్రెసు పరిపాలన ఏమిచేసిందో మీకు ఇతరులు చెప్పనక్కరలేదు" ఇతరుల మాటలను విశ్వసించనక్కర మీ పండరాదు. మీరే యోచించండి. ఎన్నికలలో పనుర్జులైనవారిని శాసనసభలకు పంపండి. మీ చేతిలో సర్వాధికారాలుంచబడినప్పుడు మీరు నిస్పృహ నిరాశలు పొందటం అసమంజసం" అన్నారు.

"సహకార ప్రజాతంత్ర" నిర్మాణానికి గ్రామపంచాయితీ లేవిధంగా తోడ్పడునో వివరిస్తూ శ్రీ ఫూల్ చంద్ గాంధీగారు దేశంలో మరికొన్ని రాష్ట్రాలలోనూ ప్రవేశపెట్టబడిన ఒక అంశము 14 నూతనంగా తాము గ్రామపంచాయితీ కమిటీ వ్యవహారాల్లో చేర్చినామనీ, గ్రామపంచాయితీ ఎన్నికలలో సక్రమవిధానం శాసనసభా ఎన్నికల సక్రమతకు దారితీస్తుందనీ, ప్రతిఅభ్యర్థినీ తూచి తూచి ఎన్నుకొనే అవకాశంతోబాటు పరిగా వర్తించని మంత్రులనైనా పదవి గద్దెదింపి వేసే అధికారం ప్రజల కొసగబడిందనేఅంటూ శ్రీ గాంధీజీ తమ ఉపన్యాసాన్ని ముగిస్తారు.

స్వాతంత్ర్యదినోత్సవం వరంగల్లులో

వరంగల్, ఆగస్టు 16: ఇచట భారత స్వాతంత్ర్య చతుర్థ వార్షికోత్సవం పండుగలో ప్రజలు పాల్గొనగాయ

జైళ్లనుండి రాగానే పాకిస్థాన్‌కు పరారీ

రజా, కూజాల అదృశ్యం

సికింద్రాబాదు, ఆగస్టు 18. బీబీ నగరు దోపిడి కేసులో ఒక ముద్దాయిగా ఉండి, దరిమిలాను స్పెషల్ టెర్రిటోరియల్ వారి ధర్మగుర్తు అని పిలువబడిన కుతుబ్షాహీ యువకుడు కూజా పాకిస్థానుకు తప్పించుకు పారిపోయాడు. అతని అస్తులన్నిటిని కస్టోడియన్ ప్రాపర్టీస్ చేసుకున్నాడు

హబుల్లాఖాన్ హత్యకేసులో ఒక ముద్దాయిగా ఉండి, ఇటీవలే హైకోర్టువారు వదలి పెట్టినట్టి మాసిక్ రజాకూడా పాకిస్థానుకు పరారీ అయ్యాడు.

'నిజాం నవాబును సాక్షిగా రప్పించాలి'

హైదరాబాదు మేజస్ట్రేటుకు విద్యార్థి ముద్దాయి వినతి

సికింద్రాబాదు, ఆగస్టు 18: తన కేసులో సాక్ష్యమివ్వడానికి నిజాం ప్రభువుకు సమనులు పంపించమని కోరుతూ మునీర్ రాజ్ అనే ఒక కళాశాల విద్యార్థి పెట్టుకొన్న అర్జీని వాలుగవ సిటీ మేజస్ట్రేటు నేటిదినం కొట్టి పారవేశారు.

నట్టి అజాగ్రత్తగానూ, దుడుకు తనంగానూ కాక పడుపుకుంటూ పోతూ ముందూ వెనకలాలోచించకుండా రాజప్రముఖు కారును అడ్డాటుగా దాటుకొనివెళ్ళి ఒక ప్రభుత్వాధిపతి ప్రాణాలకు భంగం కలిగించేటంతి పనిచేసినందుకై ఆ ముద్దాయిపైన కేసు మోపబడి విచారణ జరుగుతున్నది.

రాజప్రముఖు ఈ సంఘటనను స్వయంగా కంటితో చూచి వుంటాడనీ, దీనివినురించి కొంతకు కొంతైనా వారికి సంగతి తెలిసే వుంటుందనీ, కాని, వారి దగ్గరకు వెళ్లడం దుర్లభమైన పనికాబట్టే ఆయనవద్ద వాంగ్మూలం తీసుకోవడం పడలేదనీ దర్యాప్తు అధికారి క్రాసు పరీక్షలో చెప్పినట్లు అర్జీదారు విన్నవించుకొన్నాడు. న్యాయాన్ని పరిశీలించే విమిత్తం రాజ ప్రముఖును తప్పకుండా పిలిపించి దీనిని చెప్పకొన్నాడు.

ఈ కేసులో తితిమ్మా పలువురూ ఇచ్చిన పాక్ష్యాన్ని బట్టి రాజప్రముఖు ఈ సంఘటనను అచ్చంగా కన్నులారా చూచినట్లు స్ఫురించడం లేదని, అయినా, రాజప్రముఖుని పిలిపించడమంటే కేసు విచారణ మరింత ఆలస్యం కావడానికి ఆస్పదం ఏర్పడుతుందనీ, న్యాయ పరిపాలనలో అది ఆక్షేపకరం కిచ్చెదికూడా అంతింతమాత్రమేనని మేజస్ట్రేటుగారు తమ తీర్పులో చెప్పారు.

ఈ విషయమై హైకోర్టుకు పిల్లదానికి ముద్దాయి ఉద్దేశించాడు.

ప్రదంగా జరుపబడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను, జాతీయ పతాకం ఎగురవేయబడింది.

వరంగల్ నగరం: పట్టణ కాంగ్రెసు కార్యాలయంపై శ్రీ కె. రామేశ్వరరావుగారు జాతీయ పతాకను ఎగురవేశారు. ప్రభాతభేరితో కార్యక్రమాలు ఆరంభించబడినవి. నగరమంతయూ తోరణాలచే అలంకరించబడినది. జాతీయ యువజన కాంగ్రెస్, లేబర్ కాంగ్రెసు, సర్వోదయ సంఘము, ఆర్యసమాజము, అజంజాహీ మిల్లు కార్మిక సంఘము మొదలగు పలువురు కార్మిక సంఘము మొదలగు పలువురు కార్మికులు పాల్గొనగా ఊరేగింపు జరిపారు. సూర్యాస్తమయ సమయంలో కాంగ్రెసు కార్యకర్తలు జాతీయ పతాకావిష్కరణ గావించారు.

హనుమకొండలో 21 వార్డులలో జిల్లా అధ్యక్షులు బొమ్మకంటి సత్యనారాయణరావు, హయగ్రీవాచారి, కె. రామేశ్వరరావు, వెంకటి గోవిందరావుగార్లచే ఈ ఉత్సవాలు నిర్వహించబడినవి. బహిరంగసభ జరిగింది.

కాజీపేటలో రాజేంద్ర వాత్ అధ్యక్షుగారు స్వతంత్ర దినోత్సవాన్ని వార్డు కాంగ్రెస్ తరఫున నిర్వహించారు. రైల్వే, బస్సు, తదితర సంఘములవారు ఈ ఉత్సవాలల్లో పాల్గొన్నారు.

వరంగల్ కోటలో శ్రీ యం. యస్. రాజలింగంగారు జాతీయ పతాకను ఎగురవేసినారు. ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొనియున్న రెండు సమస్యలు: అని నెహ్రూ రాజీనామా కలవ కాంగ్రెసుకున్న పాకిస్థాన్ సంబంధిత దృష్టి పరిణామంగా దేశాన్ని ఏర్పడియున్న క్లిష్టతను ఆహార, ఆర్థిక, వైదేశిక మొదలగు అనేక సమస్యలుగూర్చి, మాట్లాడారు రాజలింగంగారు.

కాంగ్రెసునుండి రాజీనామా

భటిండా, ఆగస్టు 18: పెప్సూ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడును, ఏ. ఐ. సి. సి. సభ్యుడును అయిన సర్దార్ హీరాసింగ్ భాట్‌వాల్ గారు కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. ఏ. ఐ. సి. సి. యందలి ఇద్దరు పెప్సూ ప్రతినిధులలో ఈయన ఒకడు. మరియొకడు కొన్నాళ్లి క్రిందట రాజీనామా యిచ్చారు.

ఆంధ్రరాష్ట్ర స్థాపన సంఘం

గుంటూరులో యేర్పాటు

గుంటూరు, ఆగస్టు 15: సత్యిక ఆంధ్రరాష్ట్ర సిద్ధికై స్వామి సీతారాం చేస్తున్న కృషిని జయప్రద మొనర్చే ఉద్దేశంతో "రాష్ట్ర స్థాపనసంఘ" మనుపేర యిచట ఒక సంస్థ మాతిమముగా యేర్పాటు చేయబడింది. ఈ సంఘమునకు గౌరవాధ్యక్షులు శ్రీ స్వామి సీతారాంగారే. కార్యదర్శి డాక్టరు ఆనుంచర్ల శేషచలపతి రావుగారు. ఈ సంఘ యాజమాన్యము నకు ప్రథమ బహిరంగసభ నిన్న సాయంకాలము గాంధిపార్కులో పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ ఉప్పుటూరి వెంకటపుణ్యయ్య గారి అధ్యక్షతన జరిగింది.

సంఘ కార్యదర్శి 'రాష్ట్ర స్థాపన సంఘ' ఉద్దేశమును వివరించి అవసరమైన భారతీ ప్రభుత్వముపై పోరాటము సాగించవలయునని, అందుకై సత్యాగ్రహ సమరము నకు అందరు సిద్ధంగా వుండవలయునని హెచ్చరించారు. శ్రీ ఆమంచర్ల గోపాలరావుగారు ఆంధ్రరాష్ట్ర సాధనకై కృషి చేయుటకు స్వచ్ఛంద సేవకులు విరివిగా చేరవలయునని ప్రబోధించారు.

శ్రీ చింతలపేని శాపయ్యగారు శ్రీ స్వామి సీతారాంగారి సంకల్పము నెరవేరవరకు ఆంధ్రులు పోరాటము సాగించవలెనని విజ్ఞప్తి చేశారు.

తరువాతి భారతి ప్రభుత్వము శ్రీ స్వామి సీతారాంగారు కోరినట్లు వెంటనే ఆంధ్రరాష్ట్రము నిర్మించవలయునని కోరుతూ, భారత ప్రభుత్వ విధానంపై నిరసన తెల్పుతూ 21 వ తారీఖున హర్తాలు జరుపుటకు నిర్ణయిస్తూ తీర్మానించారు.

బహిరంగసభ తీర్మానం

రాష్ట్ర స్థాపన సంఘ యాజమాన్యన యీ 16 వ నిక్కడ కాశీ కృష్ణ మూర్తాచార్యులుగారి అధ్యక్షతన జరిగిన పౌరసభలో రాష్ట్రస్థాపనార్థం అహింసామార్గాలలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆమంచర్ల గోపాలరావుగారు కూడా ప్రసంగించారు. (స్వ. వి)

మద్రాసు శాసనసభలో ఆంధ్రరాష్ట్ర తీర్మానం

అన్నాప్రగడ కామేశ్వరరావు గారి నోటీసు

గుంటూరు, ఆగస్టు 17: జరుగబోయే మద్రాసుశాసన సభ సమావేశంలో తాము దిగువ ప్రతిపాదన చేయనున్నామని అన్నాప్రగడ కామేశ్వరరావుగారు నోటీసు యిచ్చారు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను గూర్చి స్వామి సీతారాంగారు పలికిన బుచ్చిన అభిప్రాయాలతో మద్రాసు ప్రభుత్వం ఏకీభవించి వారి సూచనల మేరకు ఆంధ్రరాష్ట్ర విభజన కొనసాగించమని కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నది ఈవర్యలు వెంటనే అమలు జరిపించి, స్వామి సీతారాంగారి ప్రాణాన్ని రక్షించవలసి వున్నది. లేకపోతే దేశంలో అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడగల ప్రమాదమున్నది.

ఆంధ్రమహాసభ కార్యదర్శి ప్రకటన

గుంటూరు, ఆగస్టు 15: ఆంధ్రమహాసభ కార్యదర్శి జి. పున్నయ్యశాస్త్రిగారు దిగువ ప్రకటన చేశారు:

"కాంగ్రెసు ఎన్నికలప్రణాళికలో భాషారాష్ట్రాలగూర్చి వెలిబుచ్చిన అభిప్రాయం అనుసరించాలని అనేకశాఖ మిచ్చేదిగా వున్నప్పటికీ, కాంగ్రెసు కార్యవర్గంవారు భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకు అనుకూలంగా తీర్మానం చేయడం హర్షింపదగ్గది. ఈ తీర్మానం చేయటంవల్ల కాంగ్రెసు సంస్థ తన ధర్మాన్ని నెరవేర్చుకొన్నది. ఇక ప్రభుత్వంకూడా పేచీలు లేని భాగాలను భాషాప్రయుక్తంగా విభజించటానికై వెంటనే పరిహరించు సంఘాలను నియమించవలసి వున్నది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో తక్షణం ఒక పరిహరించు సంఘాన్ని నియమించాలి. ఈ సంఘం తన నివేదికను ఎన్నికల తదనంతరమైనా సమర్పించవచ్చు. పరిహరించు సంఘ నియామకాన్ని గూర్చి మ ప్రకటనచేసి, స్వరాష్ట్రాలకోసం ఆందోళన పడుతున్నవారి విశ్వాసాన్ని ప్రభుత్వం సంపాదించు కోవాలి. ఇంతవరకూ భాషాప్రయుక్త విభజనలు జరుపకుండా వుండటానికి కొన్ని కొన్ని దేశసమస్యల వంటివి అడ్డు తీసులుతూ వుండటం ఎవరూ తిరస్కరించలేరు. ఇక యిప్పుడైనా ఏ కారణాలు సమస్యా లేక ఆహారసమస్యవంటి సాకులు చెప్పి భాషాధారక రాష్ట్రస్థాపనను జాయిదా వేయవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. (స్వ. వి.)

కారు ప్రమాదంవల్ల బాలుని మరణం

గుడివాడ, ఆగస్టు 18: నిన్న సాయంకాలం నాగవరప్పాడు రోడ్డుమీద అక్కడ నేని నుల్లి కార్జున రావుగారి కుమారుడు బాల నాగేశ్వరరావు (8 సం॥) ఎం. ఎస్ కి 2066 కారు క్రింద పడ్డాడు. ప్రభుత్వ ఆస్పత్రిలో చెర్పిన కొద్ది సేపటిలో మరణించాడు. పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు బదలీ అరెస్టుచేసి, దర్యాప్తులు కొనసాగిస్తున్నారు. స్వ. వి.

రాష్ట్రంలో స్వాతంత్ర్యోత్సవాలు

వంకటగిరి

హరిజన హాస్టలు బాలురు ప్రభాతభేరి జరిపించారు. జండావందనమవద్ద చిర్ల గురువాధంగారు పతాకము నెగురవేశారు. బాలికల హైస్కూలులో గురువాధంగారి అధ్యక్షతను జరిగిన సభలో త్రిపుర సుందరమ్మ, కోబాకు దుర్గిగమ్మ, కె. ఎల్. నారాయణరావుగార్లు ప్రసంగించారు.

చిత్తూరు

కాంగ్రెసు భవనంవద్ద ఎం. ఎల్. ఎ. కె. వరదాచార్యులు, త్రినివాసయ్యంగారు, కె. సి. వెంకటరాజు, విశ్వనాథం ప్రభృతులు సమావేశమై పతాకవందన మాచరించారు. పురపాలకసంఘ కార్యాలయంలో వైశ్యన్, సభ్యులు, సిబ్బంది పతాక ప్రతిష్ఠగావించుకొన్నారు. పోలీసు కార్యాలయాలలో డి. ఎస్. పి. అళ్వారుస్వాయుడు, కలెక్టరు రామచంద్రగారి సమక్షంలో పోలీసులు కవాతు జరిపి పతాక వందన మాచరించారు. కలక్టరు కార్యాలయంలో కూడా పుత్సవం జరిగింది.

తిరుపతి

మునిసిపల్ హైస్కూలులో డా॥ పి. పి. కరుణాకరన్‌గారు పతాక మెగురవేశారు. సభకు పి. వి. శేషగిరి రావుగారు అధ్యక్షత వహించారు. దేవస్థానం హిందూ హైస్కూలులో అడిషనల్ పబ్లిక్‌సెటు మేజస్ట్రేటు రఘువీరా రావుగారు పతాకప్రతిష్ఠ చేశారు.

తిరుత్తణి

పంచాయితీలోద్దు అధ్యక్షుడు డి. మునిరత్నం నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వి. సత్యనారాయణగార్లు బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు. మునిస్వామినాయుడు పార్కులో వి. కె. శివశోషాచారిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ఎం. నాగస్వామినాయుడూ, పి. గోపాలరెడ్డి, ఎ. బాలునాయుడు ప్రభృతులు ప్రసంగించారు.

ఆదోని

బళ్లారిజిల్లా కాంగ్రెసు యాజమాన్యన ప్రభాతభేరి జరిగింది. మునిసిపల్ హైస్కూలు ఎదుట భారతీయగారు పతాక ప్రతిష్ఠచేశారు. జనాబ్ ఖాజాఖాదర్ మొదీన్‌సాహెబ్ అధ్యక్షతను జరిగిన సభలో టి. జి. తిమ్మయ్య, వెంకటేశ్వరరావు, గురురాజాచార్లుగార్లు మాట్లాడారు. పెదకడుబూరులో ఎ. వెంకటరెడ్డిగారి అధ్యక్షతను సభజరిగింది. ఆలూరులో కె.ఎల్.ఎం. సోమయాజులుగారు పతాక ప్రతిష్ఠ చేశారు.

అనంతపురం

పోలీసుట్రైనింగు స్కూలులో జిల్లాకలెక్టరు జేమ్స్‌గారు పతాకము నెగురవేసి, పోలీసు వందనాన్ని స్వీకరించారు. ముదిగుచ్చు, మామిళ్లపల్లె, సిద్దరాంపురం, గ్రామాలలో కూడా పుత్సవాలు జరిగాయి.

కడప

రిజర్వుపోలీసు జిల్లా పోలీసుమైదానంలో విశ్వాసాలు జరిపారు. వీరిచ్చిన వందనాన్ని జిల్లాకలెక్టరు పి. విజికౌ వందిమూర్తిగారు స్వీకరించారు. న్యాయవాది సంఘంలో కె. పిచ్చయ్యగారు పతాకము నెగురవేశారు. పురపాలకసంఘ కార్యాలయంలో పి. శేషయ్యశెట్టిగారు పతాక ప్రతిష్ఠ చేశారు.

హిందూపురం

గాంధిచౌకులో పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు కె. ఆర్. సత్యింగారు కెండా నెగురవేశారు. విద్యాలయాలలోనూ, పురపాలకసంఘంలోను, సేవామందిరంలోనూ పతాకవందనాలు జరిగాయి. లక్ష్మీటాకీసులో కల్లూరి సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన సభలో పిల్లలమర్రి రామదాసు భాగవతులు, మృత్యుంజయశాస్త్రి, వరదాచార్య శిరోమణులు మున్నగువారు ప్రసంగించారు.

ధర్మవరం

హైస్కూలు ఎదుట జి. నారాయణశెట్టిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. హెడ్‌మాస్టరు ఎస్. సుబ్బారెడ్డిగారు పుపన్యసించారు. అన్నిపార్టీలవారు ప్రభాతభేరీలు జరిపారు.

హోసపేట

మునిసిపల్ ఆఫీసు మైదానంలో పూర్వ వైర్మాగారు పతాకారోహణ జరిపించారు. 8 జతల ఎద్దులుపూన్చిన రథముపై గాంధీ, నెహ్రూగారల చిత్రపటాలను వూరేగించారు. సాయంకాలం ఆర్. నాగనగౌడుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

గద్వాల

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శాపిల్లారుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో కాంగ్రెసు నేతలు పలువురు వుపన్యసించారు. రవీంద్ర పాఠశాలలో మునీఫ్ వంకటావధానయాదగిరిగారి అధ్యక్షతను సభజరిగింది. ఉన్నత పాఠశాలలో శాపిల్లారుగారి అధ్యక్షతను జరిగిన సభలో కె. వి. రెడ్డి, గొట్టిముక్కల కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

బ్రిటిష్ ఆటంబాంబు

లండన్, ఆగస్టు 18 బ్రిటన్‌లో తయారైన ఆటంబాంబును ఆస్ట్రేలియా ఎడారుల్లో ఉపయోగించి పరీక్ష చేయడం విషయమై ఆకక్షం ప్రభుత్వం నిన్న చర్చించినట్లు తెలుస్తున్నది.

లంచగొండి ఉద్యోగికి 3 ఏండ్లు కఠినశిక్ష

విశాఖ అసిస్టెంటు సెషన్సు జడ్జి తీర్పు

విశాఖపట్టణం, ఆగస్టు 14: వి. ఎల్. రైల్వే డి. టి. ఓ. ఆఫీసు ఎస్టాబ్లిషెంటు గుమాస్తాగా లోగడ పనిచేసిన పదరపల్లి సత్యనారాయణరావుకు, అసిస్టెంటు సెషన్స్‌జడ్జి మహమ్మద్ నిజాముద్దీనుగారు 1947 అవినీతి నిరోధక చట్టంలో (2) సెక్షనును అనుసరించి నిన్న మూడేండ్లు కఠినశిక్ష విధించారు.

వి. ఎస్. రైల్వేలో వుద్యోగాలు సంపాదించి పెట్టటానికి ముద్దాయి లంచాలు పుచ్చుకొనే అలవాటు కలిగి వున్నట్లు ఆరోపించ బడింది. చార్జీలో పేర్కొన్న 8 సందర్భాలలోనూ 1, 8 సందర్భాలలో ముద్దాయి లంచం పుచ్చుకొన్నది నిజమేనని జడ్జిగారు తెలుసుకొన్నారు ముద్దాయి, ఆయన తరఫువారు దాదాపు రు. 1 లక్షవరకు ఆస్తిని సంపాదించి వుండటంకూడా ప్రాసిక్యూషన్‌వారు పేర్కొన్నారు కానీ, ఆ ఆస్తి సమర్థనీయమైన మార్గాలలోనే వారు సంపాదించు కొన్నట్లు ముద్దాయి, ఆయన తరఫువారు నిరూపించ గలిగారని జడ్జిఅన్నారు. అయినప్పటికీ పైరెండు సందర్భాలలో ముద్దాయి లంచం పుచ్చుకొన్నట్లు స్పష్టంగా ఋజువు అవుతున్నందువల్ల 8 ఏండ్ల కఠినశిక్ష విధించామన్నారు ప్రాసిక్యూషన్ తరఫున 47 మంది, ప్రతివాది తరఫున 41 రు సాక్షులను విచారించారు ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ ప్రాసిక్యూటర్ శంకర మీనన్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. సూర్యనారాయణ శాస్త్రిగార్లు, ప్రతివాది తరఫున ఎం. పి. రెడ్డి, పి. రామారావు, బి. శ్రీరామమూర్తిగారు వాదించారు. (స్వ వి.)

భాపట్లలో 500 మంది టిక్కెటులేని ప్రయాణీకులు

భాపట్ల, ఆగస్టు 10: గత 12 నుండి నేటివరకు పోలీసులు, రిజర్వుపిబ్బంది సహాయంతో టిక్కెటు తీసుకోని అధికారులు రైళ్లలో టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్న 500 మందిని పట్టుకొన్నారు. పబ్లిక్ మేజస్ట్రేటు జి. రాఘవయ్యగారు వారిపై కేసులు విచారించి, ఒక్కొక్కరికి 3 వారాలు మొదలు 8 నెలలవరకు కఠిన శిక్షలు, రు 25/- నుండి రు 50/- వరకు జుర్మానాలు విధించారు. ఈ శిక్షల ఫలితంగా టిక్కెటు కొనకుండా ప్రయాణీకులు ప్రస్తుతం చాలా సుఖంగా ప్రయాణం చేయగలుగుతున్నారు. (స్వ. వి.)

జూదమాడినవారికి కఠిన శిక్షలు

భాపట్ల, ఆగస్టు 10: జూదమాడిన కేసులకు కొటంచేని వెంకట్రామయ్య, కొప్పూరి రామయ్య, కొపర్తి బ్రహ్మయ్య, వాసిరెడ్డి పంచయ్య అనువారికి సబ్ మేజిస్ట్రేటు పి. రాఘవయ్యగారు నిన్న ఒక్కొక్కరికి ఒకనెల చొప్పున కఠిన శిక్షలు విధించారు.

మే 19వ తర్కిల్ యిన్‌స్పెక్టరు ఎస్. కేసాద్రిరావుగారు సబ్ యిన్‌స్పెక్టరు పి. రామచంద్రరావు, కె. సుబ్బయ్యగార్లు మరి కొంతి మంది పోలీసు సిబ్బందితో అప్పికట్ల గ్రామంలో దాడిజరిపి యీ ముద్దాయిలను పట్టుకొన్నారు. వీరివద్ద జూదమాడే వస్తువులు, రు. 1824 రొక్కంకూడా దొరికాయి. (స్వ. వి.)

గుంటూరులో సభలపై నిషేధం

గుంటూరు, ఆగస్టు 17: ఈపట్టణములో రెండు మతవర్గాల మధ్య వుద్రేకాలు పెరిగి యీ 12 వ కొట్టాటలు జరిగినకారణంగా 1861 పోలీసు చట్టంలోని 30 (1) సెక్షను అనుసరించి కొద్దిపైనా తదితర బహిరంగ స్థలాలలో సమావేశాలు నిన్నటినుంచి రెండు నెలలవరకు జరుగరాదని డి. జె. ఎస్. పి. ఎం నాగభూషణంగారు వుత్తరువు జారీచేశారు. పట్టణంలో పేకాట చుట్టుపట్ల మూడుమైళ్ళ లోగా ఎక్కడా యీసమావేశాలు జరుగరాదనీ, పూర్వానుమతిలేనిదే వుత్సవాలు, వూరేగింపులు పడు పరాదని కూడా యీ నిషేధపు టాజ్ఞలో పేర్కొనబడింది. (స్వ. వి)

విజయా ఇండస్ట్రీస్ డైరక్టర్లు ముగ్గురిఅరెస్ట్

మరి ముగ్గురిపై అరెస్టు వారెంట్లు జారీ

విజయవాడ, ఆగస్టు 17: విజయా ఇండస్ట్రీస్ డైరెక్టర్లయిన జి. రామబ్రహ్మశాస్త్రి, సుంకర కోటీశ్వరరావు, కిలారి రాజీవాతుడు అనుముగ్గురిని విజయవాడ క్రమ వ్యాపార నిరోధకశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీరామచంద్రరావుగారు అరెస్టుచేశారు. వీరు గాక ఇంకొ ముగ్గురు డైరెక్టర్లు-పిడికిటి రామకోటయ్య, చిట్టూరి శ్రీరామమూర్తి, మహంకాళి సుబ్బారావులపై అరెస్టువారంట్లు జారీ చేయబడినాయి. ఇనుము- ఉక్కు కంట్రోలు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యాపారంసాగించినారనే నేరంపై వీరిపై ఇటీవల కేసులు నమోదుబడింది అరెస్టయిన డైరెక్టర్లను ఆగస్టు 14 వాడు సబ్ డివిజనల్ మేజస్ట్రేట్ శ్రీ కె. యస్. శివసుబ్రహ్మణ్యంగారు జామీనుపై విడుదలచేశారు.

'కార్తికనుమస్కీమును వెంటనేప్రారంభించాలి'

గుంటూరు, కర్నూలు, నెల్లూరు మెట్టతాలూకాలను ప్రత్యేకజిల్లా చేయాలి

పాదిలి మహాసభ తీర్మానాలు

(స్వకీయ విలేఖరి)

పాదిలి, ఆగస్టు 16: ఈ 18వ తేదీన యిచట బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన నెల్లూరుజిల్లా వెనుకబడిన తాలూకాల ఆర్థికాభివృద్ధి మహాసభలో, దర్శి, పాదిలి, కనిగిరి, కందుకూరు, కంభం, మార్కాపురం, పెనుగొండ పల్లాము, వర్నరావుపేట, పత్తిపల్లి తాలూకాలను ఒక ప్రత్యేక జిల్లాగా యేర్పాటుచేసి, ఆ జిల్లాను రాయలసీమలో చేర్చాలని నెల్లూరు జిల్లాలో వెనుకబడిన తాలూకాలకు ప్రత్యేకం ఒక ఇంజనీరింగు డివిజన్ యేర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కార్తికనుము ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం శ్రద్ధవహించాలని, యీ ప్రాజెక్టుకు అవసరమైన నీరుపోను, మిగిలిన కృష్ణా నీరును, తెలుగుప్రాంతాల అవసరం తీర్చిన మీదటనే ఇతర ప్రాంతాలకు తీసుకోవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు.

ఈ మహాసభలో, ఆర్థిక మంత్రి గోపాలరెడ్డి, పబ్లిక్ వర్క్సుమంత్రి భక్తవత్సలం, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు. మహాసభకు దాదాపు 10 వేలమంది ప్రజలు వచ్చారు. [ఈమహాసభ వృత్తాంతాన్ని సంగ్రహంగా 16వ తేదీ పత్రికలో ప్రచురించాము. విపరాలిచట పొందుపరుస్తున్నాం —సం].

పదిగంటలకు యిచట (పాదిలిలో) మహాసభ ప్రారంభమైంది. సభకు అధ్యక్షతవహించవలసిన శ్రీ కల్లూరు చంద్రమౌళిగారు రాలేకపోయినందున, బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షతవహించారు.

పానిశెట్టి మూలకొండారెడ్డిగారు సభికులకు స్వాగతమిచ్చారు.

స్వాగతోపన్యాసం

మూలకొండా రెడ్డిగారు తమ స్వాగతోపన్యాసంలో యీమహాసభను యెందుకు యేర్పాటు చేయవలసి వచ్చినదో వివరించారు. ఈ తాలూకాల ప్రజల దారిద్ర్యావస్థ తీరాలంటే, యిప్పుడు అమలు జరుపబడు చున్న కృష్ణా పెన్నారు ప్రాజెక్టు దాపున నే ఉన్నా సముద్ర మట్టానికి చాలా ఎత్తుగా ఉన్నా యీ తాలూకాలకు ఆ ప్రాజెక్టువల్ల లాభం లేదని, అందుకని కృష్ణా పెన్నారు ప్రాజె

రే డి యో

ఆగస్టు 21 మంగళవారం

మ ద్రా సు (ఎ)

ఉ॥ 7 తెలుగువార్తలు. 7–15 మద్రాసు (ఎ) వరకు 7.30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వార్తలు. 12.30 మాధ్యమిక పాఠశాలావిద్యార్థులకు, హిందీలో పాఠము. మన పశువులు. రేగ (ప్రసంగం) బి. ఏ రామారావు. 1 సంగీతము (ఎ) వరకు. 1–30 ఆంగ్లమున వార్తలు 1–40 హిందీలో వార్తలు. 1.50 తెలుగువార్తలు 2 మద్రాసు (ఎ) వరకు. 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు. పాపాత్యపారము. యుద్ధము. ప్రేమ. (ప్రసంగం). సంగీతరచనరీతులు వరము (ప్రసంగం). 4 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు. వగరుమంగారలు ఉరయూర్. (ప్రసంగం). బృందగానము. స్మృతి విన్నాలమంత్రుల్లు చరిత్ర. హెలెన్ కీలర్. (ప్రసంగం). టి. ఎస్. వరదింహారావు.

సాం॥ 5–30 అవసరాల పత్యవధ. 6 ఆంగ్లమున వార్తలు 6–10 స్థానిక (ప్రకటనలు వాతావరణము. 6–20 సి.కే.కా ఎస్ గోవిందరాజా. ముత్తుస్వాంపర్ కృతులు. 7 సంగీతము (ఎ) సంగీతాంతి. వార్మికి. పాస్ 7–30 తమిళమున వృత్తకవితుర్ 7–45 తుదు వెంగాడు వి. సుబ్రహ్మణ్యస్వామి వాదస్వరం తరువిమంది. 9 ఆంగ్లమున వార్తలు 9–15 హిందీ పాఠము. 9.30 (ఎ) వరకు. 10 వాద్యసంగీతం (ఎ) ఆర్ ఎస్. తంపి పిల్లి. టి పాడయ్య తమిళిలో. ఎస్. కే పేజావు. రాజిపత్రి పిల్లి తూరి జాదస్వరం, 10–30 ముగింపు.

మ ద్రా సు (బి)

ఉ॥ 7 తెలుగువార్తలు 7–15 ఉదయగానం (ఎ) రాధ. ఆయిలిమ్మ. మాడ పంచ. 7–30 (ఎ) వరకు.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం. 12–30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు. హిందీ పాఠము. మన పశువులు. రేగ (ప్రసంగం) బి. ఎ రామారావు. 1 సంగీతము (ఎ) 1.30 (ఎ) వరకు 1–40 వీణా సంగీతం (ఎ) 1–50 తెలుగువార్తలు 2 పారంగి విలయవిద్యాంతము. 2.15 ఉన్నతపాఠశాలావిద్యార్థులకు పాపాత్య పారము. యుద్ధము. ప్రేమ. (ప్రసంగం) సంగీత రచనారీతులు. వరము. (ప్రసంగం). 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు. వగరుగారలు. ఉరయూర్. (ప్రసంగం). బృందగానము స్మృతి విన్నాలమంత్రుల్లు చరిత్ర. హెలెన్ కీలర్ (ప్రసంగం) టి. ఎస్. వరదింహారావు

సాం॥ 5–30 (ఎ) వరకు 6–20 సాయం సంగీతం (ఎ) 6.30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి. వంగవల్లివారి. శక్తిగీతం. (ప్రకటనలు. దరదు. వాతావరణము 7 తెలుగువార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమం గోష్ఠిగానం. 7–30 పుస్తకపరిచయ వేమూరి విశ్వనాథశర్మ. 7–45(ఎ) వరకు 9.15 తమిళమునాటక 9–20 ఎస్ రాజుస్వామి 10 (ఎ) వరకు 10–30 ముగింపు.

హై ద్రా బా డ్

ఉ॥ 7 తెలుగువార్తలు 7–15 తెలుగు హిందీలో వేటి కార్యక్రమ సమీక్ష 7–20 ఈదర బాగరాజా 8 ఆంగ్లమున వార్తలు 8.15 హిందీ పాఠము 8–30 వనుమ్ఖా ఏక్ రాగ్ 8.45 వరవ్వతి అయ్యర్

మ॥ 12–30 కజవాడ (ఎ) 1 వయోలిన్ వేణువు (ఎ) 1–10 వంగీతమధర (ఎ) 1–30 ఆంగ్లమున వార్తలు 1.40 వాద్యసంగీతం (ఎ) 1–50 తెలుగువార్తలు

సాం॥ 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వార్తలు 6–10 స్థానిక (ప్రకటనలు 6–20 ఆయార్ తుపీ అమాసులాబాజా 6–45 గ్రామసీమ అష్టపదులు అంబాదాసరావ్ ఆష్టే. 7 తెలుగువార్తలు 7–15 గ్రామసీమ హంతకాంతరుడు వాటిక రరక గుడిపాటి వెంకటరమణ నిశీథాల మా కెట్టిరరక వాతావరణము 8–15 (ప్రసంగం 8.30 వరవ్వతీయ్యార్ 8–50 తుమ్రీ అమాసులాబాజా 9 ఆంగ్లమున వార్తలు 9.15 హిందీలో వార్తలు 9–30 ఈదం బాగరాజా 10–15 ముగింపు

హిందీ అభివృద్ధికి కేంద్ర విద్యాశాఖ శ్రద్ధ

న్యూఢిల్లీ ఆగస్టు 18: హిందీభాష తెలియని ప్రాంతాలలో ఆ భాషను ప్రచారంలోకి తెచ్చే నిమిత్తం విద్యాశాఖవారు ప్రత్యేకంగా ఒక అనుబంధశాఖను ఏర్పాటు చేయనున్నట్లు విద్యామంత్రి బదులు డా॥ అంబేద్కర్ శ్రీ కేశవరావు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

సింధోనాపంట అభివృద్ధిని గూర్చి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నట్లు ఆరోగ్యమంత్రి శ్రీ గంగాధరశేఖ వేసిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ పంట మద్రాసు, పశ్చిమ బెంగాలులో విరివిగా పాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఈ రాష్ట్రాల ప్రభుత్వాలతో ఈ పంట అభివృద్ధి మార్గాలనుగూర్చి చర్చిస్తున్నది.

ప్రాంతీయ భాషల్లో ప్రజాప్రతినిధి చట్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: ప్రజాప్రతినిధి చట్టాన్ని భారతిప్రభుత్వ న్యాయశాఖ హిందీలోకి తర్జుమా చేయించిందనీ, రాష్ట్రప్రభుత్వాలను కూడా ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా ఆయా ప్రాంతీయ భాషలలోకి అనువాదం చేయించి ప్రచురించవలసిందని భారత ప్రభుత్వం ఉత్తర్వు చేసిందనీ, న్యాయశాఖామంత్రి అంబేద్కర్ గారు పార్లమెంటులో ఈ వేళ చెప్పారు.

రైల్వేల అభివృద్ధికి పంచవర్ష పథకం

దేశంలోనే ఎక్కువ భాగం ఇంజన్లు, పెట్టెలు నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 17: భారత రైల్వేలకు ఇంజన్లు, రైలు పెట్టెలు, సరుకు వాగన్‌లు మున్నగువాటిని సేకరించడానికి రైల్వేబోర్డు అధ్యక్షుడు బాన్‌బార్ శెట్టి ఏర్పాటు ఖండాలకు బయలుదేరి వెళ్ళుతున్నారు. చిత్తరంజన్‌లోగాని, దాని దగ్గరగాని రైల్వే ఉక్కు కర్మాగార స్థాపనకు కల అవకాశాలను పరిశీలించడానికి ఆయన బ్రిటనులోను, ఐరోపాలోను సమీప ఉక్కు కర్మాగారాలను దర్శిస్తారు. పెరంబూరులో యూరోపియన్లకన్నిస్తున్న రైలు పెట్టెల కర్మాగారానికి యంత్రాలు పరికరాలు సేకరించే అవకాశాలుగూడ ఆయన పరిశీలిస్తారు. రైల్వే పునరుద్ధరణకు పంచవర్ష ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మొదటిదశ పూర్తి అయింది. ఇక రెండవదశ ఈ దశలో కావలసిన ఇంజనులు, బోగీలు, వాగన్లు వగయిరాలు రైల్వేబోర్డు అధ్యక్షుడు ఒరోపా ఖండానికి వెళ్ళుతున్నాడు. ఈ ఇంజన్లు వగయిరా సేకరించడానికి భారత దేశంలో 26 కోట్ల రూపాయలు, విదేశాలలో 15 కోట్ల రిక్షల రూపాయలు ఖర్చు చేస్తారు. మొత్తం 327 ఇంజన్లు కొంటారు. వీటిలో 157 భారత దేశంలో తయారవుతుతవి అనుకొంటున్నారు. భారత రైల్వేలకు కావలసిన 1,400 రైలు పెట్టెలలో 1,000 భారతదేశంలో తయారవుతవి. 9 వేల వాగన్లలో 7 వేలు భారతదేశంలో తయారవుతవి.

పార్లమెంటులో ప్రకటన

1951–52 సంవత్సరములో విదేశాలలో 20 కోట్ల 45 లక్షల రూపాయల విలువగల రైల్వే ఇంజన్లు, బోగీలు, వాగన్లు మున్నగువాటికి ఆర్డరివ్వ ప్రభుత్వంవారు సంకల్పిస్తున్నారని పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రైల్వేల స్టేట్ మంత్రి శ్రీ పంతాంగారు చెప్పారు. రాబోవు రెండు సంవత్సరాలలో భారతదేశంలో విరిగిపోయిన ఇంజన్లు వగైరా అంతరాలు ఈ క్రింది విధంగా వున్నవని ఆయన చెప్పారు.

	1952–53	53–54
ఇంజన్లు	100	122
బాయిలర్లు	49	68
బోగీలు	950	950
వాగన్లు	6,000	6,000

పార్టు 'సి' రాష్ట్రాల భవిష్యత్తు

కేంద్రప్రభుత్వ వైఖరి ఇంకా నిర్ధారణకాలేదు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 16: పార్టు సి. రాష్ట్రాలకు సంబంధించిన ప్రకృతి వర్గ నిర్మాణం ఇంకా వాదోపవాదాల అవస్థలోనే వున్నదని తెలుస్తున్నది.

ప్రభుత్వం ఈపార్టు 'సి' రాష్ట్రాలను ప్రక్కనవున్న పెద్దరాష్ట్రాలతో కలిపివేయడం తప్ప విధానంగా బయాన్లు ప్రకటించివుంది. అట్టి సందర్భంలో ఈరాష్ట్రాలలో కాపవ సభలని, భాగ్యశాయుత ప్రభుత్వాలని ఏర్పాటు చేయడంవల్ల కొత్తవర్గాలు ఏర్పడి, తుదిలేవకార్యక్రమం పాఫీగా జరగడానికి వీలుకాని పరిస్థితి ఏర్పడినదనీ ఏర్పడవచ్చు. అందువల్ల ఈకాపవ సభలు, బాధ్యతాయుత ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం ఆర్థికంగా హెచ్చు దండుగకు దారితీసే పద్ధతులు అవడమే కాక రాజకీయంగా ఆలోచనా విహీనంగా కన్పిస్తున్నవని విషయజ్ఞులు అంటున్నారు.

అదీకాక ఆర్థికంగా గూడా ఇట్టి ప్రభుత్వాలు ఇప్పుడు ఏర్పాటు చేయడం ఆ రాష్ట్రాలకు మరి ద్వాని కేగాని మరొకందుకు ఇవి పనికిరావని వీరు చెబుతున్నారు. అసలే ఇవి తుయ ఆర్థిక ప్రాంతాలు. అందులో పంచవర్ష ప్రణాళిక అమలుజరగటానికి వీటిమీద కూడా పన్నులు వేయవలసి ఉంటుందని ప్రధానే స్వయంగా యీమధ్య పార్లమెంటులో సూచించి వున్నారు. ఇట్టిపరిస్థితులలో ఇప్పుడు కాపవ సభలను, ప్రభుత్వాలను అంటూ ఏర్పాటు చేస్తే ఈ తుయం మరింతని స్థితం అవుతుందేగాని, తిగ్గడం అంటూ ఎన్నడూ జరగదు. లెక్కకడితే యీలోటు ఎట్లా కాదన్నా పాలకు రెండుకోట్ల దాకా వుంటుందని తేలుతున్నది. ఈ రెండుకోట్లను యీ విధంగా వ్యయం చేయడంకంటే పాలకు అంతమేరకు పంచవర్ష ప్రణాళికను బీదపరచడమే అని వ్యాఖ్యానాలు ఇచ్చుట బాగా వినిపిస్తున్నాయి. ఢిల్లీని ఉదాహరణ తీసుకుంటే యీ విషయంబాగా తెలిసిపోతుంది. ఇంచార్జ్ కమిటివారు, పరిగ్గా ఒకజిల్లా అంతటేనని యీ ఢిల్లీకి ఒక చీఫ్ కమిషనర్ అవసరమని స్పష్టంగా చెప్పి ఉన్నారు. అయినా ఆ మాటను ఎవరువినిపించుకోలేదు. 1938–39 లో ఢిల్లీకింద అయినఖర్చు 58 లక్షలు. ఇప్పుడు 1951–52 లో 4 కోట్ల పైచిలుకుగా యీ వ్యయం వున్నట్లు కన్పిస్తున్నది.

కృష్ణానది నీటిమట్టం

ఈ 18వ తేదీన విజయవాడవద్ద కృష్ణానదినీరు, తలుపులన్నీ దించినప్పటికి అవకట్టకు 7. 7 అడుగులు పైగా ప్రవహిస్తున్నది.

రాష్ట్రంలోని గ్రామ ప్రాంతాల్లో ఆహార స్థితి

ధాన్యం కొరతలేదని పార్లమెంటులో మున్షీ ప్రకటన

న్యూఢిల్లీ. ఆగస్టు 18: మద్రాసు రాష్ట్రంలో గ్రామప్రాంతాలలోని ప్రజలు తిండిగింజలు దొరక్క ఇబ్బంది పడుతున్నారనే మాట ఎంతమాత్రం నిజంకాదని ఆహారశాఖామంత్రి మున్షీగారు పార్లమెంటులో ఈ వేళ ఉద్ఘాటించారు.

ఎ. వి. రెడ్డిగారు వేసిన ఒక ప్రశ్నకు ఆయన ఇలా జవాబిచ్చారు:—

ఆగస్టు 13 వ తేదీనుంచి మద్రాసు ప్రభుత్వం బియ్యం రేషనింగ్ షాపుల నుంచి 6 ఔన్సులకు తగ్గించింది. అసలు మొన్న మొన్నటివరకు అవగాహన 24 వ తేదీదాకా బియ్యం రేషన్ 6 ఔన్సులు వుండేది. గ్రామప్రాంతాలలో బియ్యం సరిపడుతుందనే అభిప్రాయంతో పట్టణ ప్రాంతాలలో ఈ రేషన్ దరిమిలాన 8 ఔన్సులకు పెంచడం జరిగింది. కాని బియ్యం అనుకున్నంతగా సేకరించలేకపోవడంవల్ల, మళ్లీ పాత పద్ధతిని ప్రవేశపెట్టవలసి వచ్చింది; అంటే ఇప్పుడు పట్టణ ప్రాంతాలలో 6 ఔన్సుల చొప్పున గ్రామ ప్రాంతాలలో పరస ధరలదు కాణాలకు 2 ఔన్సుల చొప్పున బియ్యం సప్లయి చేయడం జరుగుతున్నది.

మద్రాసు ప్రభుత్వం తన వాటా గోధుమలను మరో రాష్ట్రానికి దేని కైనా ఇచ్చేసి ఆ గోధుమలకు బదులుగా బియ్యం తీసుకుంటూనంటే అందుకు కా అభ్యంతరం ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వంతో ఎందుకో అందుకు మద్రాసు ప్రభుత్వం రోజూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే ఉంటుంది. వారి మనస్సులో అసలు ఇలాంటి ఉద్దేశ్యం వున్నట్టు కా కు తెలియదు. నిజంగా వారి అభిప్రాయం ఇదే అయితే, కాస్త ఆలస్యం ఫోన్ ద్వారా కానివ్వ వేసినా నిమిషాలలో పని జరిగిపోతుంది. అని మున్షీగారు అన్నారు. మద్రాసుకు సప్లయి చేస్తున్న బియ్యం వాసిరకంది ఏమీ కాదనీ, విదేశాలనుంచి ఏ బియ్యం వస్తూవున్నదో దానినే మద్రాసుకు తాము సప్లయి చేస్తున్నామనీ మున్షీగారు వివరించారు.

ఆగోధుమ వాడకం ఎక్కువగా వుండే పంజాబు రాష్ట్రానికి బియ్యమూ, బియ్యంవాడే మద్రాసు రాష్ట్రానికి గోధుమలూ కేంద్ర ప్రభుత్వం విరివిగా సప్లయిచేస్తున్నమాట నిజమేనా? అని వి. ఎల్. సోంధీగారు ప్రశ్నించారు. (వర్తధ్వాసాలు)

మున్షీ–పంజాబును 19,000 టన్నుల బియ్యం సప్లయిచేయమని కేంద్ర ప్రభుత్వం అడిగింది; పంజాబునుంచి ఈ బియ్యం త్వరలోనే లభించగలదని అనుకుంటున్నది.

సోంధీ–పోనీ దానికేముంది: పంజాబు ప్రభుత్వానికి మీరు ఫోను చేయడమే తరవాయి పని జరిగిపోతుంది" అని సోంధీగారు మున్షీగారి మాట మున్షీగారికి అప్పగించేవరకే సభ్యులంతా గొల్లున నవ్వారు.

ఇరాక్ దేశం నుంచి ఖర్జూరాల దిగుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 17: ఆహార శాఖ మంత్రి శ్రీ మున్షీగారు పార్లమెంటులో అరగంట సేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ 25,500 టన్నుల ఇరాక్ ఖర్జూరకాయల దిగుమతిని గట్టిగా సమర్థించారు. ఈ ఖర్జూర కాయలు దమకగా దొరికినవని, క్లిష్ట ఆహార పరిస్థితిలో దేశానికి సహాయకారితైనవని మున్షీగారు చెప్పారు.

"దేశము నందలి ఆహార పరిస్థితి చాలా క్లిష్టంగా వున్న సమయమున ఈ ఖర్జూర కాయలను దిగుమతి చేశాము. దిగుమతి చేసిన ఖర్జూర కాయలలో ఒక రకం ధర బొంబాయిలో కేజీకు 0–8–6, మరి యొకదాని ధరం 0–2–6 ఈ రెండు రకాలు బొంబాయిలో పౌరుకు రూపాయి అమ్ముతున్నది. దిగుమతి కాక ముందు బాప్రాలోను, అవి అందిన తగువాటి బొంబాయిలోను వాటిని తినిపి చేశారు దిగుమతి చేసిన్న ఖర్జూరకాయల ధర బొంబాయి ధరల కంటే చాలా తక్కువగా వుండడంవల్ల బొంబాయి వర్తకులు దిగుమతి యైన కాయలు సప్లాయి రకమని ప్రచారం చేయ మొదలు పెట్టారు. ఈ ఆరోపణలు నిజం కావని విచారణలో తేలింది. బొంబాయి 18,500 టన్నులు కావాలని కోరింది. వారికి 7,000 టన్నులు సప్లయి చేశాము, మధ్య ప్రదేశ్ 8 వేల టన్నులు కోరగా 8 వేల టన్నులు మాత్రమే సప్లయి చేశాము. ఈ వ్యవహారాల్లో బొంబాయికి 2,20,000 రూపాయలు, మధ్య ప్రదేశ్‌కు 4,80,000 రూపాయలు నష్టం వచ్చింది. ఖర్జూరకాయలు చెడిపోయినవని సకాలమున కేంద్ర ప్రభుత్వానికి తెలుపక పోవడం వల్లనే ఈ నష్టం వారికి కలిగింది. సకాలమున తెలిపిన యెడల మరో విధంగా వాటిని పోకడ కొట్టేవారము" అని శ్రీ మున్షీగారు చెప్పారు.

విశాఖ రేవులో ఆహారధాన్యాల దిగుమతి

విశాఖపట్టణం, ఆగస్టు 18: కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ మొపర్లికంటి తిరుమల రావుగారు నిన్న సాయంత్రము రేవులో ఆహారధాన్యాల ఎగుమతి దిగుమతులు తనిఖీ చేశారు. తరువాత విజయనగరం వెళ్లారు.

పాకిస్థాన్‌తో బ్రిటన్ అమెరికాల కుట్ర

కాంగ్రెస్ కార్యదర్శి గౌతమ్ హెచ్చరిక: నెహ్రూ విదేశాంగ రాజనీతి ప్రశంస

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఆగస్టు 15. "నేడు భారత ప్రభుత్వం అవలంబిస్తున్న విదేశాంగ రాజనీతి ఏ విధంగా పరిశీలించినా సర్వోత్కృష్టమైనదనందుకు ఎట్టి సందేహమూ లేదు. అది జాతిపితగాంధీజీ మనకు బోధించిన అహింస, సత్యము అనే సిద్ధాంతాల మీద నే ఆధారపడి ఉండడమే దీనికి కారణం" అని, అ. భా. కాంగ్రెస్ కార్యదర్శి మోహన్‌లాల్ గౌతమ్‌గారు ఈ పాయంకాలం యిచ్చిన అంధ్ర రాష్ట్ర యువజన కాంగ్రెస్ మహాసభల సందర్భంలో ఏర్పాటు చేయబడిన పైజ్ఞానిక సభలో ప్రసంగిస్తూ ఉగ్గడించారు.

గౌతమ్‌గారు ఈ మధ్యాహ్నం విజయవాడ నుండి యిక్కడకు వచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో, గౌతమ్‌గారికి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డిగారికి స్వాగతం యివ్వబడింది. తిరువేంకట సంజీవరెడ్డిగారు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం పై జాతీయపతాకాన్ని ప్రతిష్ఠించారు. జిల్లా కాంగ్రెసువారు సంజీవరెడ్డి, గౌతమ్‌గార్లకు విందు చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు నీలం సంజీవరెడ్డిగారు ప. గోదావరి జిల్లాబోర్డు కార్యాలయంలో జాతీయపతాకోత్సవం చేసి, సర్దారు వల్లభభాయిపటేలు చిత్ర పటాన్ని ఆవిష్కరించారు. బోర్డు అధ్యక్షులు మూగంటి సీతారామదాసుగారు అధ్యక్షత వహించారు. అనంతరం అతిథులకు అల్పాహార విందు చేయబడింది.

4 గంటలకు గౌతమ్‌గార్కి, సంజీవరెడ్డిగార్కి ఏలూరు పురపాలక సంఘం వారు పౌరసన్మానం ఇచ్చారు. చైర్మన్ శ్రీ బ్రహ్మయ్యగారు స్వాగత పత్రాలు చదివి సమర్పించారు. సాయంకాలం 5 గంటలకు సర్దార్ దండు నారాయణరాజు నగర్‌లో శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఎం. ఎల్. ఏ. గారి ఆధ్వర్యత క్రింద పైజ్ఞానిక సభలు ప్రారంభమైనాయి.

సత్యనారాయణ రాజుగారు ప్రస్తుతం జరుగుతున్న యువజన కాంగ్రెస సభల ప్రాతినిధ్య స్వభావాన్ని కొనియాడి విజయవాడ నుండి కొండరు చేసిన విమర్శనలను తీవ్రంగా ఖండించారు. అలాంటివారు నిర్మాణాత్మకమైన విమర్శనలు చేస్తే ఎక్కువ దేశసేవచేసిన వారౌతారన్నారు. కాంగ్రెస రాజ్యంలో వ్యక్తి స్వాతంత్ర్యం లేదని ఒక వర్గంవారు విమర్శిస్తారు. కాని ఈ లోపాన దేశంలో ప్రకటింపబడే పత్రికలన్నింటిలోనూ, కాంగ్రెసుమీద విమర్శలేని పత్రిక చూపగలరా, అని ప్రశ్నించారు.

కాంగ్రెసులో విభేదాలున్నాయి. అవి ఈ రోజే రాలేదు. గత చరిత్రలో అనేకపార్టు యింతకన్నా తీవ్రమైన అభిప్రాయభేదాలు వచ్చాయి. కాని, కాంగ్రెసు వాటన్నిటినీ పరిదిద్దుకొని యీ 60 ఏండ్లనుండీ తన కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగించి దేశాన్ని ముందుకు తీసికొని పోతోంది. ఈపార్టి అలాగే జరిగి తీరుతుందనీ, కార్యరంగంలో దిగేవరికీ, మళ్లీ అందరూ ఒకటే అనే వ్యక్తి ఆదర్శాన్ని, ఈ పార్టి కూడా కాంగ్రెసు అగ్రనాయకులు మనందరికీ ప్రతిపాదిస్తారనీ దృఢంగా విశ్వసిస్తున్నాము. అని సత్యనారాయణ గారన్నారు. తర్వాత శ్రీ సత్యనారాయణ రాజుగారు గౌతమ్‌గారి దేశసేవను గురించి సభికులకు పరిచయం చేశారు.

గౌతమ్‌గారి ప్రసంగం

మోహన్‌లాల్ గౌతమ్‌గారు హిందీలో ఉపన్యసించగా సత్యనారాయణ రాజుగారు తెలుగున తర్జుమా చేశారు.

"మనం స్వతంత్రులమైంది నాల్గు సంవత్సరాలు పూర్తిచేసి ఐదవ సంవత్సరం ప్రారంభిస్తున్నాం. ఈ కాలంలో మనం అనేక విపత్తులను ఎదుర్కొన్నాం. దేశవిభజనవల్ల కల్గిన ఫలితాలు యింకా అనుభవిస్తూనే ఉన్నాం. ప్రస్తుతం మనల్ని ఎదుర్కొంటున్న పాకిస్తాను సమస్య ఈ విభజన పరిణామమే. ఈ సమస్య మన ప్రభుత్వానికి చాలా ఆందోళన కలిగిస్తోంది. పరిస్థితులు చూస్తే ఎనిమిదేండ్లైనా పాకిస్తానుకూ మనకూ యుద్ధం తిటస్థించే ప్రమాదం కన్పిస్తూ వుంది. మన ఆదర్శం మనకు పాకిస్తానులోగాని, ఏ దేశంలోగాని, ఎన్నడూ యుద్ధం ప్రాప్తించ కూడదనే. బలే, ఎవరైనా మనల్ని అమితంగా దాడిచేస్తే దాన్ని మనశక్తి అంతటితోనూ ఎదుర్కొంటాం. పాకిస్తాను కూడా, తాను చేస్తున్న ఈ యుద్ధ ప్రచారంవలని పొరబాటును త్వరలోనే గుర్తింపగలదని విశ్వసిస్తున్నాను."

తరువాత గౌతంగారు, భారత పాకిస్తాన్ దేశాల బలాబలాలను గురించి చెప్పి యీసారి మళ్ళీ మూర్ఖంగా పాకిస్తాన్ కాశ్మీర్‌లో చొరబడితే వారెంత పొరబాటు చేసేందీ త్వరలోనే తెలుసుకొంటారు అని హెచ్చరించారు. "పాకిస్తాన్ వారి మీద బ్రిటిషువారికి అభిమానముంటే మిచిత్రం లేదు. ఈ మధ్య, బ్రిటిషు సేనాధికారులలో ప్రముఖులు పాకిస్తానులో సంచారం చేస్తున్నారు. బహుశా, వారికి భారతదేశంపైకి దాడి కూటమివారూ మూడో యుద్ధానికి సన్నద్ధులౌతున్నారు. యుద్ధమే సంధి విస్తే ఈ రెండింటిలోనూ దేనితోనూ చేరనని భారతదేశం తన విదేశనీతిగా ప్రకటించింది. యుద్ధం వలన సమస్యపరిష్కారం కాకపోవడమే కాక మరింత ఆపదలు, యుద్ధం రాకూడదని కోరే మైన దేశాలన్నీ భారతదేశంయొక్క తటస్థతనే పూర్తిగా అవగాహన చేసికొన్నాయి. భారతదేశం ఈ విధంగా తన విదేశాంగ నీతిని, కాపాడి నిర్వహించిన మార్గంలో నడుపుకుంటూన్నది. ఈ విధానంవల్ల భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచంలో చాలా హెచ్చుస్థాయి అందుకున్నది. కాని యిందువల్ల కొన్ని విషయాలు తేలకపోలేదు. భారతదేశానికి అత్యవసరమైన ఆహారం యివ్వగల దేశాలు ఆహారాన్ని నిరాకరించాయి అందువల్ల మనకు చిక్కులు కల్గినా ఈ విధానమే పరోక్షంగా మైనదనీ, మనకు తేలుతుంది. ఇందువల్ల, ప్రతి విషయంలోనూ, ఆహారం విషయంలో నేమి, యితర విషయాల్లో నేమి, భారతదేశం స్వశక్తిపై నిలబడవలసిన అవసరాన్ని మరింత హెచ్చైంది. అందువల్ల మన ప్రజలందరూ, ప్రస్తుతం ఉన్న కంట్రోళ్ళు, నిర్బంధాలూ, కొరతలూ, లేమీ సహనంతో భరించడానికి సిద్ధంగా ఉండాలి."

కాంగ్రెసు తప్ప యింకేదీ దేశాన్ని ఉద్ధరించ లేదని గౌతమ్‌స్పష్టీకరణ

భవిష్యత్తులో, దేశాన్ని ఎదుర్కొంటున్న ఈ సమస్యలను పరిష్కరించే శక్తిగల సంస్థగాని, పార్టీగాని, కాంగ్రెసుతప్ప వేరేదైనా ఉన్నదా అని ఆలోచించాలి. నాకటువంటి దేదీ కన్పడడంలేదు. ఏ పార్టీకి, కాంగ్రెసు కున్నంత దేశ మొత్తంమీద పలుకుబడిగాని, కాంగ్రెసులో ఉన్నంతమంది సమర్థులైన వ్యక్తులు గాని లేరు.

కమ్యూనిస్టుపార్టీ విషయంలో అట్టే చెప్పనక్కరలేదు. ప్రజలే వారికి విముఖులు.

ఇక సోషలిస్టుల విషయంలో వారి పూర్వాపరాలలోనే, అవగా ప్రస్తుత సోషలిస్టుపార్టీ కాంగ్రెస్ సోషలిస్టు పార్టీగా ఉండేప్పుడు, ఆ పార్టీ విచ్ఛిన్నమవడానికి కారకులలో వేనూ ఒకణ్ణి. ఆ వాదు వారు సోషలిజానికీ, దేశానికీ చాలా నష్టచేశారు. కాంగ్రెసులో ప్రగతి శీలశక్తు లన్నింటినీ ఏకీకృతుల్ని చేసి, కాంగ్రెసునే ముందుకు తీసికొనిపోయే ప్రయత్నం చేశారు. కాని వారో భ్రమ ప్రమాదంలో పడిపోయి కాంగ్రెసులోంచి తప్పుకున్నారు. 1946 లో కాంగ్రెసు బ్రిటిషువారితో రాయబారాలు జరుపుతున్న రోజుల్లో, కాంగ్రెసు సామ్రాజ్యవాదులతో రాజీపడి చేయగలదనీ, తలచిన గమ్యస్థానాన్ని విస్మరించిందనీ అభిప్రాయపడి వారు విడిపోయారు. అదీ కాక 1942 ఉద్యమంలో వారిలో కొందరు వ్యక్తులు రహస్యోద్యమంలో కొంత ప్రతిష్ఠ సంపాదించుకోడం, ఆనాటి ఉద్యమం ప్రజాబలంతో పాగుతుంటే, అదంతా తామే సాగిస్తున్నామనే భ్రమలోపడి, తాము కాంగ్రెసునుండి వెళ్ళిపోయినా, ప్రజలంతా తిమ వెనుకవస్తారనే పొరబాటుపడి వారు వెళ్ళిపోయారు.

కాని కాంగ్రెస్ బ్రిటిషువారిని ఇళ్ళగొట్టి స్వతంత్రం సంపాదించింది. ప్రజలు సోషలిస్టులనంట వెళ్ళలేదు. కాని వారుమాత్రం తిమ పొరబాటు ఒప్పుకోలేకపోయారు. ఫలితం వారిలోనే చీలికలు వచ్చాయి. అదుగా ఆచార్య, తిరో సోషలిస్టుపార్టీ పెట్టబడింది. ఆచార్య పట్వర్ధన్ పన్యసించాడు. రామపట్వర్ధన్ అజ్ఞాతం అయిపోయారు. లోహియా పార్టీలో భాగ్యశాలిగల పదవుల్లో ఉండినవాడు. ఆచార్య నరేంద్రదేవ్, కమలా చటోపాధ్యాయి, అందరూ కార్యక్రమాల నుండి విరమించుకొన్నారు ఈవాడు జయప్రకాశ్, ఆశోక మెహతాతప్ప ఆ పార్టీలో చెప్పుకోతగ్గవా రెవ్వరూ మిగల్లేదు. కాంగ్రెసులో ఉన్నంతకాలం పై వారంతా ఏకంగా ఉండి, కాంగ్రెసుకూ సోషలిజానికీ బంధం చేశారు.

ఈ పార్టీముందు దేశాన్నే విధంగా ఉద్ధరిస్తుందో ప్రజలే ఆలోచించాలి.

ప్రజాపార్టీ విషయం: ఇందులో చేరిన వారందరూ ఏదో ఒక ఎన్నికలో అపజయం పొందినవారే. వీరందరిలోనూ, ఈ విషయంలో తప్ప వేరే ఏ విషయంలోనూ, రాజకీయ దృక్పథాల్లోగాని, ఆశయాల్లోగాని, ఏవిధమైన ఏకత్వమూ లేదు. ఒకరో విధంగా ప్రసంగిస్తే, మరొకరు మరో విధంగా అంటున్నారు.

ఈ మధ్యనే చేరిన రఫీ అహమ్మద్ కిద్వాయిగారు తాము కాంగ్రెసులోంచి రాజీనామాయిస్తూ, కాంగ్రెస్ కంట్రోళ్లను కొనసాగించాలని తీర్మానిస్తే, కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్ గారు కంట్రోళ్ళు పోవాలని ప్రచారం చేస్తున్నారనీ, ఈ విధంగా కాంగ్రెసు ఆదేశాలు భిన్నం చేయబడుతున్నాయి కనుక తాము కాంగ్రెసులోంచి వెళ్ళిపోతున్నామన్నారు. వారు ప్రజాపార్టీలో చేరిన రెండు రోజులకే ఆ పార్టీవారు కంట్రోళ్లకు వ్యతిరేకంగా తీర్మానించి, వారి ఎన్నికల ప్రణాళికలు తయారుచేశారు. జవాబీ కిద్వాయిగారు దీనికి ఏమి సమాధానం చెప్పుతారో చూడాలి. ప్రజాపార్టీ నాయకులెవ్వరూ సోషలిస్టులవలె, కాంగ్రెసుతో సిద్ధాంతి రీత్యా విభేదం రావడంవల్ల కాంగ్రెసు వదలినవారు కారు. వ్యక్తులతో భేదాభిప్రాయాలవల్ల వారు వదలివెళ్లారు. కాంగ్రెసువారు చాలాపొరబాట్లుచేశారు. కాని ఆ పొరబాట్లను దిద్దవలసినంతే కాంగ్రెసు వదలివెళ్లడం మాత్రం సరైన మార్గం కాజాలదు. ఈ విధంగా ఆశభంగం పొంది పరితపిస్తున్న ముసలివారి చేతుల్లో దేశభవిష్యత్తు పెట్టడం ఎంతయుక్తమో ప్రజలే నిర్ణయించాలి అన్నారు. ఉపన్యాసం ముగిస్తూ శ్రీ గౌతమ్‌గారు రచ్చే ఎన్నికల్లో యువజనులంతా కాంగ్రెసుకే సహాయం చేయాలన్నారు.

తర్వాత శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారు మాట్లాడారు.

గౌతమ్‌గారు యీ రాత్రే పండిత గడ్డి, అల్లూరి సత్